01ATP22FF_01ATP22FF.qxd 22-10-2022 PM 10:56 Page 1

అనంతపురం/శ్రీ సత్యసాయి
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
ఆదివారం 23 అక్టోబర్ 2022 పేజీలు : 04

ప్రజలకు మేలు చేయాలన్నదే ముఖ్యమంత్రి జగన్ ఆకాంక్ష

- గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమంలో ఎమ్మెల్యే అనంత

సంక్షేమ పథకాలను లబ్దిదారులకు వివరిస్తున్న ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి

అనంతపురం సిటీ, అక్టోబర్ 22 ప్రభాతవార్త

అన్ని వర్గాల ప్రజల సంక్షేమమే లక్ష్యంగా ముఖ్యమంత్రి వైఎస్ ఝగన్‌హోహన్‌రెడ్డి పరిపాలన కొనసాగిస్తుటే ప్రతిపక్ష నేత చంద్రబాబు ప్రజా సంక్షేమానికి అవరోధాన్ని సృష్టిస్తున్నారని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి విమర్శించారు. నగరంలోని 22వ డివిజన్‌లో శనివారం స్థానిక కార్పోరేటర్ లీలావతితో కలిసి స్థానిక అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికీ వెళ్లి ఆయా కుటుంబాలకు అందిన సంక్షేమ పథకాలను వివరించి స్థానికుల నుంచి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఆయా సమస్యల పరిష్కార దిశగా అవసరమైన అంచనాలను తయారు చేయాలని స్థానిక అధికారులకు ఎమ్మెల్యే ఆదేశించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి మీడియాతో మాట్లాడుతూ.. 75 ఏళ్ల స్వాతంత్ర్య భారతదేశంలో ఏ రాష్ట్రంలోనూ అమలు చేయని విధంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారన్నారు. అంతేకాకుండా ఇచ్చిన ప్రతి హామీని అమలు చేసే దిశగా మూడేళ్ల పాలనలోనే ఆచరణలో చూపెట్టి ప్రజా మన్ననలు చూరగొంటున్నారన్నారు. 40 ఏళ్ల రాజకీయ జీవితం, 14 ఏళ్లు ముఖ్యమంత్రిగా పననిచేశానని చెప్పుకుంటున్న చంద్రబాబునాయుడు తన పాలనలో ఇలాంటి సంక్షేమ పథకాలను ఎందుకు అమలు చేయలేకపోయారని ఆయన ప్రశ్నించారు. కేంద్రంలో , రాష్ట్రంలో బిజెపి, టీడీపీలు కలిసి పనిచేసినా ఏనాడూ ప్రజా సంక్షేమం గురించి పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. అయితే ప్రజలకు మేలు చేస్తున్న ముఖ్యమంత్రి ప్రభుత్వాన్ని దించేలా కుట్రలకు పాల్పడుతున్నారని ఆయన విమర్శించారు. ఎవరెన్ని కుట్రులు చేసినా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సంక్షేమ పథకాలను అమలు చేసి 2024లో కూడామరోసారి ముఖ్యమంత్రి బాధ్యతలు చేపడుతారని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ వీసం, డిప్యూటీ మేయర్ కొగటం విజయభాస్కర్‌రెడ్డి, మార్కెట్‌యార్డు వైస్ చైర్మన్ ఓబిరెడ్డి, రాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్ కార్పోరేషన్ డైరెక్టర్ గౌస్‌బేగ్, నగరాధ్యక్షులుచింతాసోమశేఖర్‌రెడ్డి, సీనియర్‌నేతలు ఆలమూరు శ్రీనివాస్‌రెడ్డి, పోతులయ్య, ఉమ్మడి మధన్‌మోహన్‌రెడ్డి, నాగేంద్ర, దివాన్జి, మహిళా నేతలు కృష్ణవేణి, రాధాయాదవ్, శోభారాణి, భారతి, చెన్నారెడ్డి, కార్పోరేటర్లు సంపంగి రామాంజినేయులు, సుజాత, లావణ్య తదితరులు పాల్గొన్నారు.

ఓటరు లిస్ట్ తయారీలో జాగ్రత్తలు పాటించండి

- జిల్లా కలెక్టర్ ఎస్. నాగలక్ష్మీ

మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ ఎస్. నాగలక్ష్మీ

అనంతపురం అక్టోబర్ 22 ప్రభాతవార్త :

ఉపాధ్యాయ, పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల కోసం ఓటరు లిస్టు తయారీలో జాగ్రత్తలు పాటించాలని జిల్లా కలెక్టర్ ఎస్. నాగలక్ష్మీ ఈఆర్వోలు, ఏఈఆర్వోలతో పేర్కొన్నారు. స్థానిక కలెక్టర్ లోని రెవిన్యూ భవన్‌లో జిల్లా కలెక్టర్ ఎస్. నాగలక్ష్మీ నేతృత్వంలో అనంతపురం - కడప- కర్నూల్ ఉపాధ్యాయ పట్ట భద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్ బసంత్‌కుమార్, అనంతపురం జాయింట్ కలెక్టర్ కేతన్‌గార్గ్ , పెనుకొండ సబ్ కలెక్టర్ కె. కార్తీక్ ,అనంతపురం డిఆర్వో గాయత్రిదేవి, సత్యసాయి జిల్లా డిఆర్వో కొండయ్యలు హాజరైయ్యారు.సమావేశంలో జిల్లా కలెక్ టర్. ఎస్. నాగలక్ష్మీ మాట్లాడుతూ ఓటరు గుర్తింపు కోసం దరఖాస్తు చేసుకున్న వారి ఆధార్ కార్డులు, సర్టిఫికెట్లు దుర్వినియోగం కాకుండా ఉండేందుకు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. వాలంటీర్లను ఎన్నికల ప్రక్రియలో ఏ దశలోనూ భాగస్వాములను చేయోద్దన్నారు. నోటిఫికేషన్ తేదీ నాటికి మూడేళ్లకు ముందు పట్టభద్రులైన యువత, కనీసం ఆరేళ్లుగా ఉపాధ్యాయ వృత్తిలో ఉన్న వారు ఎమ్మెల్సీ ఎన్నికలలో ఓటు హక్కు కోసం దరఖాస్తు చేసుకునేందుకు ప్రత్యేక డ్రైవ్‌లు ఏర్పాటు చేయాలన్నారు. ప్రతి తహశీల్దార్ కార్యాలయంలోనూ దరఖాస్తుదారుల సౌలభ్యం కోసం ప్రత్యేక కౌంటర్ ఏర్పాటు చేయాలన్నారు. అరకొర సమాచారంతో ఉన్న దరఖాస్తులను తృణికరిచకుండా దరఖాస్తుదారుడనికి సమాచారం ఇచ్చి తిరిగి అప్లై చేసుకునేలా చూడాలన్నారు. నవంబర్ 7 నాటికి దరఖాస్తు స్వీకరణ పూర్తి అవుతుందని ఆఫ్‌లైన్‌లో అందే దరఖాస్తులను ఎప్పటికప్పుడు ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని ఆదేశించారు.

ప్రాథమిక ఉపాధ్యాయులకు ఓటు పక్కు లేదు

ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలలో ప్రాథమిక తరగతుల వారికి మాత్రమే బోధించే ఉపాధ్యాయులకు ఓటు హకు 2 లేదని జిల్లా కలెక్టర్ ఎస్. నాగలక్ష్మీ స్పష్టం చేశారు. ప్రైమరీ పాఠశాల, ఉన్నత పాఠశాలల్లో ఒకే కేంద్రంగా పని చేసే సంస్థల్లో పొరపాటునా కేవలం ప్రాథమిక తరగతుల ఉపాధ్యాయులకు కూడా ఓటు హక్కు కోరుతూ విద్యా సంస్థలు దరఖాస్తులు పంపే అవకాశం ఉందన్నారు. యాజమాన్యాలకు ఓటు హక్కు అర్హతలపై అవగాహన కల్పించాలన్నారు. స్థానికేత, వృత్తి అనుభవం ఇతర అర్హతలపై ఈఆర్వోలు, ఈఏఆర్వోలు స ష్టత కలిగి ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ గాయత్రీదేవి, డిఆర్డీఏ పిడి నరసింహారెడ్డి, ఆర్డీవోలు మునిసిపల్ కమిషనర్లు, తహశీల్దార్లు, ఇతర ఈఆర్వోలు పాల్గొన్నారు.

జగన్‌రెడ్డి ఆధ్వర్యంలో వాల్మీకి బోయలకు మరణ శాసనం

- 52 జీవోపై మండిపడ్డ మాజీ మంత్రి కాలవ శ్రీనివాసులు

మాట్లాడుతున్న మాజీ మంత్రి కాలవ శ్రీనివాసులు

అనంతపురం అర్బన్, అక్టోబర్ 22 ప్రభాతవార్త

రాష్ట్రంలో లక్షలాది వాల్మీకి బోయలకు మరణ శాసనం రాసే విధంగా 52వ జీవో ఉత్తర్వులు విడుదల చేయడంపై రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌రెడ్డిపై మాజీ మంత్రి కాలవ శ్రీనివాసులు తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. ఈ సందర్భంగా శనివారం ఆయన విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ.. ఉత్తర్వులు జారీ చేయడంలో అంత్యంత ఏమిటి..? దీని వెనక ఉండే రాజకీయ కుట్ర కోణం ఏమిటి..? అని ప్రజలకు సమాధానం చెప్పాలని జగన్‌మోహన్‌రెడ్డిని డిమాండ్ చేశారు. వాల్మీకి బోయలను మరొక్కసారి మోసగించే విధంగా ఏక సభ్య కమిటీ పేరుతో రిటైర్డ్ ఐఏఎస్ అధికారి శామ్యూల్ ఆనంద్‌కుమార్ ఆధ్వర్యంలో కమిటీ వేయడంపై ప్రభుత్వ ధోరణిని నిరసించారు. చంద్రబాబునాయుడు ప్రభుత్వంలో వాల్మీకుల ఆర్థిక సామాజిక విద్య స్థితిగతులను సంపూర్ణంగా పరిశీలించి భారతదేశంలో 33 అత్యంత ప్రాచీన ఆటవిక తెగల్లో వాల్మీకి తెగ ప్రముఖమైందని పేర్కొన్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి అనంతపురంపార్లమెంట్ ప్రధాన కార్యదర్శి శ్రీధర్‌చౌదరి,జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ పూల నాగరాజు, టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

పేద రోగులకు ధైర్యం నింపని

పెద్ద ఆసుపత్రి

- పనిచేయని తాగునీటి పరికరాలు,

అత్యవసర విభాగాల్లో ఏసీలు

అత్యవసర విభాగంలో పనిచేయని ఏసిలు

పనిచేయని తాగునీరు అందించే యంత్రం

అనంతపురం కలెక్టరేట్, అక్టోబర్ 22 ప్రభాతవార్త

ఉమ్మడి అనంతపురం జిల్లాలో దశాబ్ద కాలం నుంచి వైద్య సేవలు అందించిన జిల్లా కేంద్ర ఆసుపత్రి నేడు పేద రోగులకు అత్యవసర వైద్యం దీర్ఘకాలిక జబ్బులకు నివారణ వైద్యం అందించడంలో విఫలం చెందుతోందని జిల్లాలోని ప్రజలు నిరాశను వ్యక్తం చేస్తున్నారు. జిల్లాలోని వివిధ గ్రామాల పేద రోగులు ప్రైవేట్ ఆసుపత్రులలో ఖరీదైన వైద్యానికి ఆర్థిక స్తోమత లేక జిల్లా కేంద్రంలో పేద రోగులు పెద్ద ఆసుపత్రిగా పిలుచుకునే ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో తమ జబ్బులు బాగు చేయలేని విధంగా ఉండి జీవచ్ఛవాలుగా మిగులుతున్నామని దీంతో తాము ప్రైవేట్ ఆసుపత్రులకు వెళ్లలేక ఆర్థిక స్తోమత లేక అనారోగ్యాలతో దేవుడు ఎంత కాలం బతికిస్తే అంతకాలం ఉంటామని ఆయుష్షు ఇచ్చిన దేవుడే తీసుకుపోతాడని నిరువేధంతో ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మన రాష్ట్రంలో ప్రభుత్వ ఆసుపత్రులోల గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రిలో గుండె ఆపరేషన్లు స్టెంట్లు వేసి గుండె జబ్బులకు వైద్యం అందిస్తుందని అదే విధంగా తెలంగాణలో నిజామాబాద్ లాంటి వెనుకబడిన జిల్లాలో ఒక రోజులో 24 మోకాలు కీలు మార్పిడి శస్త్ర చికిత్సలు చేసి విజయవంతంగా రోగులకు వైద్యం చేశామని అక్కడి వైద్యాధికారులు చికిత్సలు పొందిన రోగుల వివరాలతో టీవీల్లో వైద్య సేవలను ఉచితంగా అందించిన విషయాలను టీవీల్లో చూపించడం ప్రజలు మన జిల్లాలో ఆంధ్రప్రదేశ్‌లో వెనుకబడిన జిల్లా అయిన అనంతపురం లాంటి ముఖ్యమైన అధునాతన భవనాలతో నిర్మితమైన ధర్మాసుపత్రిలో వైద్యస ఏవలు అందించడంలో వెనుకబాటుకు గురికావడం ప్రజలను నైరాస్యంకి గురిచేస్తోంది. పేదలకు ప్రభుత్వం తరుపున జగనన్న ఆరోగ్య సేవలు కొంత అందుతున్న పేద రోగులకు సంజీవినిగా నిలవాల్సిన ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి వైద్య సేవలు ఆశించిన స్థాయిలో అందకపోవడం ఆధునిక వైద్య పరికరాలు ఉన్నా వాటిని ఉపయోగించుకోవడంలో సరైన విధంగా రోగులకు వైద్య సేవలు అందడం లేదని రోగులు వాపోతున్నారు. అత్యవసరమైన విభాగమైన ఐసియులో వెంటిలేటర్లు, ఆక్సీజన్ సరఫరా, శీతలీకరణ యంత్రాలు పనిచేయకపోవడం, రోగుల ప్రాణాలు పోయే విధంగా ఐసియు భాగంగా ఉందని రోగులు వాపోతున్నారు. ఇలా చెబుతూ పోతే కాన్పుల వార్డు చిన్న పిల్లల చిక్సి వార్డు కార్డియాలజీ విభాగంలలో వైద్యం ఆశించిన విధంగా లేదని పేద రోగులు విధి లేని స్థితిలో ప్రైవేట్ ఆసుపత్రులకు దీనస్థితిలో అప్పులు చేసిచికిత్సలకు వెళ్తున్నారు. యువ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి, విద్యా, వైద్యానికి తమ ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యతనిస్తోందని సగర్వంగా ప్రకటిస్తున్న పేద రోగులకు భరోసా ఇవ్వలేని విధంగా ఉన్న సర్వజన ప్రభుత్వ ఆసుపత్రులకు నిధులను ఇచ్చి పేద రోగులకు వైద్య సేవలు అందజేయాలని జిల్లా వ్యాప్తంగా ప్రజలు ప్రజా ప్రతినిధులు వేడుకుంటున్నారు.

అభివృద్ధి వికేంద్రీకరణ ప్రజా ఉద్యమం

సమావేశంలో మాట్లాడుతున్న జెఎసి కన్వీనర్ రామిరెడ్డి

సమావేశానికి హాజరైన ప్రతినిధులు

అనంతపురం, అక్టోబర్ 22 ప్రభాతవార్త బ్యూరో

అభివృద్ధి, అధికార వికేంద్రీకరణ, రాయలసీమ హక్కుల సాధన కోసం, శ్రీభాగ్‌ఒడంబడికలోని అంశాల అమలుకు నిరంతరం పోరాటాలు చేస్తూ, పార్టీలకు అతీతంగా అన్ని వర్గాలతో ప్రజా ఉద్యమాలు నిర్మించేందుకు అభివృద్ధి వికేంద్రీకరణ సాధన సమితి నూతన జాయింట్ యాక్షన్ కమిటీ (జెఎసి) నిర్ణయించింది. శనివారం అనంతపురంలోని ఉపాధ్యాయ భవన్‌లో వివిధ సాంస్కృతిక సంఘాలు, స్వచ్ఛంద సంస్థలు, మేధావులు, కళాకారులు, విద్యా వంతులు, నిరుద్యోగులు, విద్యార్థులు, ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాలు, జర్నలిస్టుల సంఘాలు, రైతులు, కార్మిక సంఘాలతో అభివృద్ధి వికేంద్రీకరణ సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు కెవి.రమణ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో తొలి అడుగుగా ఉమ్మడి అనంతపురం జిల్లా జెఎసి ఆవిర్భావించింది. ఈ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సమావేశంలో రాయలసీమ హక్కులు, శ్రీభాగ్ ఒడంబడికలో అంశాలపై చర్చించి, వాటి సాధన కోసం కృషి చేయాలని

-ప్రత్యేకంగా సీమ హక్కుల సాధనకు నిరంతర పోరాటం
- అభివృద్ధి, అధికార వికేంద్రీకరణ నూతన జెఎసి తీర్మానం
- జెఎసి కన్వీనర్‌గా సీనియర్ న్యాయవాది ఆలూరు రామిరెడ్డి
- కోకన్వీనర్‌గా న్యాయవాది సి.హనుమన్న
- కోర్ కమిటీ సభ్యులుగా సీనియర్ జర్నలిస్టు కేపి కుమార్ సహా 9 మంది ఏకగ్రీవం
- నవంబర్ 16న శ్రీభాగ్ ఒప్పందం దినం సందర్భంగా అనంతపురంలో భారీ సదస్సుకు తీర్మానం

మిగతా 4లో....

కేంద్రాన్ని ప్రశ్నించే దమ్ము ఏపి ప్రభుత్వానికి లేదు

- ఎపిలో బిజెపికి నూకలు కూడా రాలవు - డా.శైలజానాథ్ ధ్వజం

విలేకర్ల సమావేశంలో మాట్లాడుతున్న డా.సాకే శైలజానాథ్

అనంతపురం, అక్టోబర్ 22 ప్రభాతవార్త బ్యూరో

రాష్ట్ర సమస్యలపై కేంద్ర ప్రభుత్వంని ప్రశ్నించే దమ్ము, ధైర్యం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నేతృత్వంలోని ప్రభుత్వానికి లేదని ఏపిసిసి అధ్యక్షుడు డా.సాకే శైలజానాథ్ ధ్వజమెత్తారు. శనివారం అనంతపురం జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ప్రెస్‌మీట్‌నిర్వహించారు. ఈ కార్యక్రమం డిసిసి అధ్యక్షులు బండ్లపల్లి ప్రతాప్‌రెడ్డి అధ్యక్షతన జరిగింది. పిసిసిఅధ్యక్షులు శైలజానాథ్ మాట్లాడుతూ.. రాహుల్ గాంధీ పాదయాత్ర మనకు నాలుగు విషయాన్ని సూచిస్తుందన్నారు. గమనించండి ఈ దేశం ప్రమాదంలో పడింది. ఈ దేశ రాజ్యాంగం ప్రమాదంలో పడింది. ప్రభుత్వ సంస్థలు ప్రమాదంలో పడ్డాయి. దేశ ప్రజల ఆస్తులు కూడా తమవి కాకుండా పోయిన రోజు చూస్తున్నాం. ఈ రాష్ట్రాన్ని పరిపాలిస్తున్నది బిజెపి పార్టీ అని మా నాయకుడు రాహుల్ గాంధీ స్పష్టంగా చెప్పారన్నారు. అధికార, ప్రతిపక్ష పార్టీలు రాష్ట్రానికి జరిగిన అన్యాయాన్ని అడిగే ధైర్యం కూడా చేయటం లేదన్నారు. రాజరిక వ్యవస్థ అంతానికి కాంగ్రెస్ పార్టీ పోరాడింది. కానీ ఈ రోజు ఢిల్లీలో ఒక రాజు రాష్ట్రంలో ఒక రాజు వారి చెప్పింది పోలీసు వారికి వేదం. రాష్ట్రానికి జరిగిన అన్యాయాన్ని కేంద్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించే ధైర్యం వీరికి లేదు. ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక హోదా 10 సంవత్సరాలు కావాలని ఇస్తామని చెప్పిన బిజెపి పెద్ద మనుషులు ఎక్కడికి పోయారు సిగ్గులేకుండా ఏ మొహం పెట్టుకుని మాట్లాడుతారు. ఈ రాష్ట్రంలో బిజెపి పార్టీకి నూకలు కాదు కదా మంచి నీళ్లు కూడా ముట్టవు. ఈ రాష్ట్ర బిజెపి నాయకులకు అంత యోగ్యత ఉంటే విశాఖపట్నం ఉక్కు కర్మాగారాన్ని ప్రైవేటీకరణ చేయకుండా ఆపమనిచెప్పండి. అమరావతి రాజధాని ప్రకటించమని చెప్పండి, రాయలసీమ వెనుకబడ్డ జిల్లాలకు ప్రత్యేక ప్యాకేజీ ఇవ్వమని చెప్పండి, సెంట్రల్ యూనివర్సిటీ బిల్డింగులు కూడా కట్టించాలని అధములు. ఈ రాష్ట్ర ప్రయోజనాలు కాపాడడానికి దేశ ప్రయోజనాలు కాపాడడానికి రాహుల్ గాంధీ నాయకత్వం తప్ప మరి నాయకత్వం లేదని తెలియజేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు కాపు గాజులవాసు, ఉరవకొండ ఇన్‌చార్జ్ రవికృప రామానాయుడు, రాయదుర్గం ఇన్‌చార్జ్ కొరివి నాగరాజు, రాష్ట్ర బిసి సెల్ ప్రధాన కార్యదర్శి చెన్నప్ప, ఓబిసి జిల్లా అధ్యక్షులు రామ్‌చరణ్‌యాదవ్, జాతీయ కాంగ్రెస్ పార్టీ మానవ హక్కుల సంఘం జిల్లా అధ్యక్షురాలు మసాలా రవి, సింగనమల మండలం కన్వీనర్ పూల ప్రసాద్, రాప్తాడు నాయకులు భోగినేపల్లి గోవిందు, కన్వీనర్‌జిల్లా ప్రధాన కార్యదర్శి వడ్ల ఆంజినేయులు, రుద్రంపేట మండల కన్వీనర్ శర్మాస్‌వలి, బుక్కరాయసముద్రం మండల కన్వీనర్ సురేష్, ఎన్ఎస్‌యుఐ రాష్ట్ర నాయకులు పులిరాజ్, సుబ్బారెడ్డి తదతర నాయకులు, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

పోలీసుల అదుపులో ఎంఎల్‌సి పిఎ

హిందూపురం, అక్టోబర్ 22 ప్రభాతవార్త

హిందూపురం వైకాపా నియోజకవర్గం మాజీ సమన్వయకర్త చౌళూరు రామకృష్ణారెడ్డి హత్యకేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న ఎంఎల్‌సి వ్యక్తిగత పిఎ గోపికృష్ణను శు క్రవారం అర్ధరాత్రి ధర్మవరం పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. చౌళూరు రామకృష్ణారెడ్డి హత్యకేసును సంబంధించి పోలీసు ఉన్నతాధికారులు సీరియస్‌గా పరిగణిస్తూ విచారణ నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలోనే గోపికృష్ణను పోలీసులు అదుపులోకి తీసుకుని విచారణ నిర్వహిస్తున్నట్లు తెలిసింది. ఈ విషయంపై విచారణ అధికారి రెండవ పట్టణ సిఐ వెంకటేశ్వర్లును వివరణ కోరగా గోపికృష్ణను అదుపులోకి తీసుకోలేదని సమాధానం ఇచ్చారు.

పోలీస్ సంక్షేమ చర్యల చరిత్రలో మరో మైలు రాయి

అనంతపురం క్రైం, అక్టోబర్ 22 ప్రభాతవార్త

జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్‌లో నూతనంగా నిర్మించిన వివిధ వస్తువులు, సరుకులు అందుబాటులో ఉంచిన అనంత పోలీస్ వెల్ఫేర్ క్యాంటీన్‌ను శనివారం అనంతపురం రేంజ్ డిఐజి ఎం.రవిప్రకాష్ ప్రారంభించారు. ఈ సందర్భంగా డిఐజి మాట్లాడుతూ.. సాధారణంగా ఎక్కడైనా పోలీస్‌వెల్ఫేర్ క్యాంటీన్‌లు చిన్న భవనంలో నిర్వహిస్తుండటం చూస్తున్నాము. ఇక్కడ విశాలంగా ఏర్పాటు చేయడం, వివిధ కంపెనీల సహకారం కూడా తీసుకున్నారన్నారు. జిల్లా ఎస్పీ చొరవ అభినందనీయం. ఇందులో శ్రమించిన అందరికి అభినందనలు తెలియజేస్తున్నట్లు తెలిపారు. ప్రస్తుత పరిస్థితుల్లో పోలీసులు నిత్యం బిజీగా ఉంటారు. విధులకు వెళ్లాల్సి ఉంటుంది. ఈ క్రమంలో బయటికెళ్లి వస్తువులు, సరుకులు తీసుకురావడం ఇబ్బందిగా ఉంటుంది. ఈ క్యాంటీన్ వల్ల పోలీసులకు కొద్ది వరకు ఇబ్బంది తగ్గుతుందన్నారు. ఎస్పీ పక్కీరప్ప కాగినెల్లి మాట్లాడుతూ.. జిల్లా ఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన వారంలోనే వెల్ఫేర్ మీటింగ్‌పెట్టి చర్చించాన్నారు. అప్పుడే సిపిసి క్యాంటీన్‌ను పెద్దగా చేయాలని తలంచానన్నారు. ఈ క్యాంటీన్‌ను కేవలం ఐదు నెల్లోనే పూర్తి చేయడం ముదావహం. త్వరలోనే ఆన్‌లైన్ సిస్టం రూపొందించి సరుకులను బుక్ చేసేలా విధానాన్ని తీసుకొస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీలు జె.రామ్మోహన్‌రావు, ఇ.నాగేంద్రుడు, హనుమంతు, అనంతపురం ఇన్‌చార్జ్ డిఎస్పీ ఆర్ల శ్రీనివాసులు సిసిఎస్ డిఎస్పీ ఎస్.మహబూబ్‌బాషా, గుంతకల్లు డిఎస్పీ యు.నరసింగప్ప, ట్రాఫిక్ డిఎస్పీ ప్రసాదరెడ్డి, తాడిపత్రి డిఎస్పీ చైతన్య, హావెల్ స్ కంపెనీ ప్రతినిధి లోకనాథ్, వండర్ చెఫ్ కంపెనీ ప్రతినిధి శ్రీనివాస్, సిఐలు రవిశంకర్‌రెడ్డి, శివరాముడు, విజయ్‌భాస్కర్‌గౌడ్, జాకీర్ హుస్సేన్, చక్రవర్తి, దేవానంద్, రాము, విశ్వనాథ్‌చౌదరి, వెంకటేష్‌నాయక్, కృష్ణారెడ్డి, ఎస్సై సుధాకర్‌యాదవ్, ఆర్ఎస్ఐలు రాజశేఖర్‌రెడ్డి, రమేష్ నాయక్, ప్రదీప్‌సింగ్, ప్రవీణ్‌కుమార్, పురుషోత్తం, బాలాజీ నాయక్, జిల్లా పోలీసు అధికారుల సంఘం అడహక్ కమిటీ సభ్యులు సాకే త్రిలోక్‌నాథ్, సుధాకర్‌రెడ్డి, తేజ్‌పాల్, శ్రీనివాసులునాయుడు, శివప్రసాద్, పాల్గొన్నారు.

క్యాంటీన్‌పు ప్రారంభిస్తున్న అనంతపురం రేంజ్ డిఐజి ఎం.రవిప్రకాష్

02ATP27_02ATP27.qxd 22-10-2022 PM 10:28 Page 1

ప్రతిపక్షాలు ఏ కార్యక్రమం చేపట్టినా కోర్టు అనుమతి తీసుకోవాల్సిందే..

- ఉమా మహేశ్వర నాయుడు

మాట్లాడుతున్న టీడీపీ నేత ఉమామహేశ్వరనాయుడు

కళ్యాణదుర్గం, అక్టోబర్ 22 ప్రభాతవార్త : రాష్ట్రంలో ప్రతిపక్షాలు ఏ కార్యక్రమం చేపట్టినా కోర్టులను ఆశ్రయించాల్సి వస్తోందని, దీంతో రాష్ట్రంలో రాజ్యాంగం అమలు అవుతోందని స్పష్టమవుతోందని కళ్యాణదుర్గం నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జ్ మాదినేని ఉమామహేశ్వరనాయుడు ఆరోపించారు. ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీకి పేరు మార్పు విషయంపై గతంలో చేపట్టిన కార్యక్రమాన్ని పోలీసులు అడ్డుకుని ఉమామహేశ్వర నాయుడును అరెస్టు చేసి కేసు నమోదు చేయగా హైకోర్టును ఆశ్రయించి తిరిగి రిలే నిరాహార దీక్ష చేపడుతున్నారు. రెండో రోజు చేపడుతున్న ఈ కార్యక్రమానికి సిపిఐ, సిపిఎం పార్టీల నాయకులు కూడా సంఘీభావం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఉమామహేశ్వరనాయుడు ప్రభుత్వంపై తీవ్రంగా విరుచుకు పడ్డారు. తమకు బలమైన కేడర్ ఉందని, ఎటువంటి ఇబ్బందులు పెట్టినా ఎదుర్కొనడానికి సిద్ధంగా ఉన్నామని, ప్రతి కార్యక్రమానికి హై0కోర్టు అనుమతి తీసుకుని చేపట్టడం రాష్ట్రంలో దురదృష్టకరమని ఆయన అన్నారు. అమరావతిని స్మశానంగా మార్చి పాదయాత్ర చేస్తున్న రైతులను తీవ్రంగా ఇబ్బందులకు గురిచేయడం రాష్ట్ర ప్రభుత్వానికి సిగ్గు చేటని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

ఆవుల దేవర కార్యక్రమానికి హాజరైన టీడీపీ నేతలు

టీడీపీ సీనియర్ నాయకులకు ఘన స్వాగతం పలుకుతున్న టీడీపీ నేతలు

కళ్యాణదుర్గం, అక్టోబర్ 22 ప్రభాతవార్త : నియోజకవర్గంలోని కంబదూరు మండలం కొత్తపల్లి గ్రామంలో ఆవుల దేవర సందర్భంగా మాజీ శాసనసభ్యులు టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఉన్నం హనుమంతరాయ చౌదరి, రాష్ట్రకార్యదర్శి నిర్వహక కార్యదర్శి కరణం రామ్మోహన్‌చౌదరి, టీడీపీ సీనియర్ నాయకులు చౌళం మల్లికార్జున, మాజీ మార్కెట్‌యార్డు చైర్మన్ పాపంపల్లి రామాంజినేయులు, మాజీ మండల కన్వీనర్ దండా వెంకటేషులు తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా టీడీపీ నాయకులు వారికి ఘన స్వాగతం పలికారు.

విద్యార్థి అమరవీరుల ఆశయ సాధనకై పోరాడుదాం

- పిడిఎస్‌యు కణేకల్లు మండల కమిటీ నాయకులు

మాట్లాడుతున్న పిడిఎస్‌యు నాయకులు

కణేకల్లు, అక్టోబర్ 22 ప్రభాతవార్త : పట్టణంలో ప్రగతి శీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పిడిఎస్‌యు) కణేకల్లు డివిజన్ మొదటి మహా సభను నిర్వహించారు. ఈ సభ అధ్యక్షత రాయదుర్గం డివిజన్ కార్యదర్శి మల్లెల ప్రసాద్ వహించారు. వక్తలు పిడిఎస్‌యు జిల్లా అధ్యక్షులు జిసి ప్రకాష్, అరుణోదయ జిల్లా అధ్యక్షులుచంద్రప , అనంతపూర్ టౌన్ కార్యదర్శి శ్రీహరి మాట్లాడుతూ.. ప్రగతి శీల విద్యార్థి ఉద్యమ నిర్మాత, ఉస్మానియా అరుణతార జార్జిరెడ్డి జంపాల పిడిఎస్ యూ ఆవిర్భావానికి బాటలు వేశాడన్నారు. కేంద్రంలో మోడీ ప్రభుత్వం నూతన విద్యా విధానం అమలు చేసి విద్యా కాషాయికరణను చేపడుతోందన్నారు. మన రాష్ట్రంలో నూతన విద్యా విధానం ద్వారా జగన్ ప్రభుత్వం ఉన్నత పాఠశాలల్లో ప్రాథమిక పాఠశాలలను విలీనం చేస్తుందన్నారు. దీని వల్ల ప్రాథమిక ప్రభుత్వ విద్యకు బాల, బాలికలు దూరం అవుతున్నారని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా 2.35 లక్షల ఉద్యోగాలిస్తామని జగన్ నిరుద్యోగులను మోసం చేశాడని తెలిపారు. విశ్వ విద్యాలయాల్లో ప్రమాణాలు పడిపోతున్నాయన్నారు. విశ్వవిద్యాల యంలో అవినీతి అక్రమాలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. పిడిఎస్‌యూ కణేకల్లు మండల నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఆనంద్‌రాజు, గంగరాజు, యోగి, శ్యాం ప్రసాద్, కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

డాక్టర్ పూతల నాగరాజును గెలిపించండి

- సిఐటియూ నాయకుడు బి. మల్లికార్జున

ఓటును అభ్యర్థిస్తున్న దృశ్యం

రాయదుర్గం, అక్టోబర్ 22 ప్రభాతవార్త : 2023 మార్చిలో శాసన మండలికి జరిగే ఎన్నికలలో పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల నియోకవర్గానికి ప్రోగ్రేసివ్ డెమొక్రటిక్ ఫ్రంట్ అభ్యర్థి డాక్టర్ పోతల నాగరాజుకు మొదటి ప్రధాన్యత ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని సిఐటియూ జిల్లా సహాయ కార్యదర్శి బి. మల్లికార్జున ఉపాధ్యాయులను పట్టభద్రులను కోరారు. స్థానిక సిఐటియూ నాయకులతో కలిసి పోతుల నాగరాజు విజయాన్ని కాంక్షిస్తూ ఉపాధ్యాయులకు పట్టభద్రులకు శనివారం రాయదుర్గం పట్టణంలో కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బి. మల్లికార్జున మాట్లాడుతూ ప్రస్తుత శాసన మండలిలో ప్రజల సమస్యలను చట్ట సభల్లో వినిపిస్తూ, నిస్వార్థ ప్రజా సేవకులుగా అందరి ప్రశంసలు పొందుతున్న ప్రోగ్రేసి డెమొక్రటి ఫ్రంట్ , యుటిఎఫ్, ఎస్‌టియు, జన విజ్ఞాన వేదిక, ఉద్యోగ ఉపాధ్యాయ, విద్యార్థి, నిరుద్యోగ, బహుజన మేధావులు, కుల సంఘాలు, ప్రజా సంఘాలు, న్యాయవాదులు డాక్టర్లు మద్దతుతో మన ముందుకు వస్తున్న పూతుల నాగరాజుకు మొదటి ప్రధాన్యత ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థించారు. ఈకార్యక్రమంలో సిఐటియూ నాయకులు తిమ్మరాజు, రామాంజి, రమేష , అంజి, శంకర్, ఎస్ఎఫ్ఐ నాయకులు వీరేష్, విష్ణు తదితరులు పాల్గొన్నారు.

కెంపేగౌడ విగ్రహ ప్రతిష్ఠాపనను విజయవంతం చేయండి

కుంచటిగలను ఆహ్వానిస్తున్న అనంతరాజు

మడకశిర అక్టోబర్ 22 ప్రభాతవార్త; కర్నాటక రాష్ట్రం టుమకూర్ జిల్లా శిరా తాలూకాలోని చిక్క హులికుంటలో 23వతేది ఆదివారం ఉదయం 10 గంటలకు కెంపేగౌడ విగ్రహ ప్రతిష్ఠాపన మరియు కుంచటిగల బృహత్ సమావేశము జరుగునని మడకశిర నియోజకవర్గ కుంచటిగల సంఘం అధ్యక్షులు మరియు రోళ్ళ జడ్పిటీసి బి.అనంతరాజు శనివారం ఒక ప్రకటనలో తెలియజేశారు. కావున మడకశిర నియోజకవర్గంలోని కుంచటగలందరు అధిక సంఖ్యలో పాల్గొని కెంపేగౌడ విగ్రహ ప్రతిష్ఠాపన మరియు కుంచటిగల సమావేశమును విజయవంతం చేయాలని ఆయన కోరారు.

సమగ్ర పణాళికతో గ్రామీణాభివృద్ధి

సర్పంచు సుదర్శన్‌రెడ్డికి సన్మానం

డి.హిరేహాళ్ అక్టోబరు 22 ప్రభాతవార్త : పంచాయతీలు వాటి పరిధిలోని గ్రామాల అభివృద్ధికి ముందుగా సమగ్ర ప్రణాళిక ఎంతో అవసరమని సోమలాపురం సచివాలయ సర్పంచు సుదర్శన్‌రెడ్డి పిలుపునిచ్చారు. శనివారం డి.హిరేహాళ్ మండల కేంద్రంలోని దివంగత పారిశ్రామిక వేత్త ఇబ్రహీం సాబ్ స్వగృహంలో మండలంలోని పలువురు సచివాలయాల సర్పంచులు, వైకాపా కార్యకర్తలు సర్పంచును సన్మానించారు. గత వారంలో జాతీయ స్థాయిలో మన దేశ రాజదాని డిల్లీలోని డాక్టర్ బీ.ఆర్.అంబేద్కర్ ఇంటర్ నేషనల్ ఇన్‌స్ట్యూట్‌లో గ్రామీణ అభివృద్ధి అందుకు కావాల్సిన సమగ్ర ప్రణాళిక తదితర అంశాలపై జరిగిన రెండు రోజుల శిక్షణా తరగతులకు ఆయన హజరై డిల్లీ పర్యటన ముగించుకుని శుక్రవారం తన స్వగ్రామం చేరుకున్నారు. ఈ సందర ్భంను పురస్కరించుకుని సహచర సర్పంచులు, పలువురు వైకాపా నాయకులు, కార్యకర్తలు ఈ సన్మాన కార్యక్రమం నిర్వహించారు. జాతీయ స్థాయిలో గ్రామీణాభివృద్ధిపై జరిగిన రెండు రోజులు శిక్షణా తరగతులకు జిల్లా పరిషత్ ఉన్నతాధికారులు ఈ శిక్షణకు ఎంపిక చేసిన విద్యా వంతులైన సర్పంచుల్లో బాగంగా సర్పంచు సుదర్శన్‌రెడ్డిని ఎంపిక చేశారు. సన్మానం అనంతరం ఆయన మాట్లాడుతూ నాకు ఈ అకాశం అందేలా సహకరించిన ఎమ్మెల్యే కాపు రామచంద్రారెడ్డి, తనకు సన్మానంచేసిన తోటి సర్పంచులకు, వైకాపా నాయకులకు, కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు. ఇందులోసర్పంచులుపరమేశ్వర్, దొణప్ప, వైస్‌సర్పంచు కరిడి మల్లికార్జున, ఎంపిటీసీ సభ్యులు శివలింగప్ప, వైకాపా జిల్లా స్టీరింగ్ కమిటీ సభ్యులు రవింద్రనాథ్‌రెడ్డి, విద్యాకమిటీ ఛైర్మెన్ తొండ వెంకటేశులు, సింగిల్‌విండో ప్రెసిడెంటు వెంకటరెడ్డి, నాయకులు సింగాడి జగదీష్, రహంతుల్లా, విజయగౌడు, సింగాడి మంజునాథ, ధర్మేంద్రగౌడు, అంజిరెడ్డి, మల్లికారున, ఖాశీపీర, సైకిల్ తిప్పేస్వామి, శివారెడ్డి, ఈశ్వర్‌రెడ్డి, వన్నూరుస్వామి, తిమ్మారెడ్డి, శంకరపరప పాల్గొన్నారు.

నాడు-నేడులో నాణ్యతకు ప్రాధాన్యం

నాడు-నేడు సమీక్షలో మాట్లాడుతున్న ఎంపీపీ సలహాదారులు

డి.హిరేహాళ్ అక్టోబరు 22 ప్రభాతవార్త : మన రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి సామాన్యుడి జీవన ప్రమాణాలపై దృష్టి సారించి నిరుపేదల అభివృద్ధి విద్యతోనే సాధ్యమని విద్యకు పెద్దపీట వేశారని ఎంపీపీ సలహాదారులు వన్నూరుస్వామి తెలిపారు. శనివారం డి.హిరేహాళ్ మండలం కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఇన్‌ఛార్జ్ ఎంపీడీఓ బాస్కర్‌బాబు ఆధ్వర్యంలో జరిగిన నాడు-నేడు నిర్మాణం పనులపై సమీక్ష సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఎంపీపీ సలహాదారులు మాట్లాడుతు మండల పరిధిలోని ఆయా పాఠశాలల్లో ప్రస్తుతం జరుగుతున్న మన బడి నాడు-నేడు రెండవ విడత నిర్మాణం పనుల్లో నాణ్యత పాటిస్తు త్వరితగతిన పూర్తి చేయాలని ఆయన ప్రధానోపాధ్యాయులను కోరారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని నిర్మాణ పనులు సక్రమంగా చేసేందుకు ఆయా పాఠశాలల విద్యా కమిటీ సభ్యులు ప్రధానోపాధ్యాయులకు తోడుగా ఉంటూ తమ వంతు బాధ్యత తీసుకుని ఎటువంటి ఇబ్బందులు కలుగ కుండ సహకరించాలని ఆయన చెప్పారు. ఏవైనా జటిలమైన సమస్యలు ఎదురైతే తమ దృష్టికి తీసుకువస్తే తాము మన ఎమ్మెల్యే కాపు రామచంద్రారెడ్డి దృష్టికి తీసుకెళ్ళి సమస్య పరిష్కారంకు కృషి చేస్తామని ఆయన చెప్పారు. ఇందులో ఎంఈఓ తిమ్మప్ప. ఏపీఎం శివప్రసాద్, గ్రామ సచివాలయాల ఇంజనీరింగ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

ద్విచక్ర వాహనాన్ని ఢీకొన్న కారు

- ఇద్దరికి తీవ్రగాయాలు

ప్రమాదంలో గాయపడిన ఓబిరెడ్డి నాగులప్పలు

బత్తలపల్లి, అక్టోబర్ 22 ప్రభాతవార్త : అనంతపురం కదిరి జాతీయ రహదారిపై మండలపరిధిలోని నల్లబోయనపల్లి బస్టాప్‌వద్ద ద్విచక్రవాహనాన్ని కారు ఢీకొన్న ప్రమాదంలో ఇరువురు తీవ్రంగా గాయపడ్డారు. పోలీసులు తెలిపిన వివరాల మేరకు శనివారం రాత్రి బత్తలపల్లి నుండి ముదిగుబ్బ మండల ఈదులపల్లికి ద్విచక్రవాహనంలో వెళుతున్న వారిని కదిరి వైపు నుండి అనంతపురంకు వెళుతున్న కారు ఎదురుగా వచ్చి ఢీకొనింది. ఈ ప్రమాదంలో ద్విచక్రవాహనంలో వెళుతున్న ఈదులపల్లికి చెందిన ఓబిరెడ్డి, బ్రహ్మదేవరమర్రికి చెందిన నాగలప్పలకు కాళ్ళువిరిగాయి. వారిని స్థానికులు వెంటనే ఆర్డీటికి తరలించారు. ప్రథమ చికిత్స అనంతరం మెరుగైన చికిత్స కోసం అనంతపురం తరలించారు. బత్తలపల్లి పోలీసులు కేసు నమోదు చేసుకుని ధర్యాప్తు చేస్తున్నారు.

మానేపల్లిలో కర్నాటక మద్యం స్వాధీనం

లేపాక్షి, అక్టోబర్ 22 ప్రభాతవార్త : మండలంలోని మానేపల్లి గ్రామంలో కర్నాటక నుండి మద్యం తరలిస్తున్న హరికృష్ణ అనే వ్యక్తి వద్ద నుండి 96 టెట్రా ప్యాకెట్లు స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ మునీర్‌అహ్మద్ తెలిపారు. కర్నాటక నుండి మానేపల్లికి కర్నాటక మద ్యం తరలిస్తున్నారన్న సమాచారంతో పోలీసులు కాపు కాచి ద్విచక్రవాహనంపై వస్తున్న హరికృష్ణను ఆపి వాహనాన్ని తనిఖీ చేయగా అందులో 96 మద్యం ప్యాకెట్లు లభ్యమయ్యాయన్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని హరికృష్ణను అరెస్ట్ చేసి కోర్టుకు హాజరుపరుస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

పట్టభద్రుల ఓటు హక్కు వజ్రాయుధం

మోదుగుల కుంటలో ఎమ్మెల్సీ ప్రచారం

తాడిమర్రి, అక్టోబర్ 22 ప్రభాతవార్త

పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల నియోజకవర్గం టీడీపీ అభ్యర్థి ప్రచారంలో శనివారం పలు గ్రామాల్లో టీడీపీ నాయకులు నిర్వహించారు. ఈ సందర్భంగా మద్దెల చెరువు, మోదుగుల కుంట, కునుకుంట్ల, రామాపురం గ్రామాల్లో టీడీపీ ఎమ్మెల్సీ అభ్యర్థి రాంగోపాల్‌రెడ్డిని గెలిపించాలని మండల టీడీపీ కన్వీనర్ కూచిరాము కోరారు. ఈ సందర్భంగా పలువురు నాయకులతో కలిసి ఆయన గ్రామాల్లో పర్యటించి పట్టభద్రుల జాబితాను తయారు చేసి వారి ఇళల వద్దకు వెళ్లి ఓటు హక్కు విలువను తెలియజేసి తప్పనిసరిగా టీడీపీ అభ్యర్థిని గెలిపించాలని, రాబోయే ఎమ్మెల్సీ ఎన్నికల్లో టీడీపీ అభ్యర్థి విజయధంకా మోగించేలా చూడాలని పట్టభద్రులను కోరారు. ఈ కార్యక్రమంలో పాపానాయుడు, మరువపల్లి లక్ష్మినారాయణ, పలువురు తెలుగు దేశం నాయకులు పాల్గొన్నారు.

టపాసుల దుకాణాలు తొలగింపు

హిందూపురం టౌన్, అక్టోబర్ 22 ప్రభాతవార్త

మున్సిపల్ అధికారులతో వాగ్వివాదం చేస్తున్న వ్యాపారులు

పట్టణంలోని ఎంజిఎం క్రీడామైదానంలో అనుమతులు లేకుండా ఏర్పాటు చేసిన టపాసుల దుకాణాలను శనివారం మున్సిపల్ అధికారులు తొలగించారు. అనుమతులు లేకుండా, పన్నులు చెల్లించకుండా, ట్రేడ్ లైసెన్స్ లేకుండా టపాసుల దుకాణాలు నిర్వహిస్తున్నారని తొలగించేందుకు మున్సిపల్ అధికారులు జెసిబితో వెళ్లారు. టపాసుల వ్యాపారులు మున్సిపల్ అధికారులతో వాగ్వివాదానికి దిగారు. మీ ఇష్టం వచ్చినవారికి చెప్పుకోండంటూ అధికారులతో వాదనకు దిగారు. ఈ క్రమంలో మున్సిపల్ అధికారులు పోలీసుల సాయంలో అక్రమంగా ఏర్పాటు చేసిన దుకాణాలను తొలగించారు. మున్సిపల్ కమీషనర్ వెంకటేశ్వరరావు ప్రభాతవార్తతో మాట్లాడుతూ టపాసుల దుకాణానికి అనుమతితో పాటు మైదానంలో వ్యాపారాలు నిర్వహించేందుకు అనుమతులు, ట్రేడ్‌లైసెన్స్, పన్నులు చెల్లించాలని నిబంధనల విరుద్దంగా వ్యాపారాలు నిర్వహిస్తే చర్యలు తీసుంటామన్నారు.

త్రిలింగ దర్శనం కొరకు ఆర్టీసి బస్సు సర్వీసు

హిందూపురం టౌన్, అక్టోబర్ 22 ప్రభాతవార్త

కార్తీకమాసం పురస్కరించుకుని త్రిలింగ దర్శనం కొరకు ఆర్టీసి వారు ప్రత్యేక బస్సు సర్వీసు ఏర్పాటు చేసినట్లు ఆర్టీసీ డిఎం ఆవుల నరేంద్రరెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి సోమవారం హిందూపురం నుండి బస్సు ఉదయం 5 గంటలకు బయలుదేరి మహానంది, యాగంటి, తాడిపత్రిలోని శ్రీబుగ్గరామలింగేశ్వరస్వామి ఆలయాలను సందర్శించి రాత్రి 11 గంటలకు తిరిగి హిందూపురం చేరుకుంటుందన్నారు. పెద్దలకు 835 రూపాయలు, పిల్లలను 435 రూపాయల ధర నిర్ణయించినట్లు తెలిపారు. భక్తులకు అడ్వాన్స్ బుకింగ్ సౌకర్యం కల్పించడం జరిగిందని ఆయన తెలిపారు.

నిందితులను కఠినంగా శిక్షించాలి

మాట్లాడుతున్న రెడ్డి సంఘం నాయకులు

హిందూపురం టౌన్, అక్టోబర్ 22 ప్రభాతవార్త

వైకాపా నేత చౌళూరు రామకృష్ణారెడ్డి హత్య కేసు నిందితులను కఠినంగా శిక్షించాలని రెడ్డి జెఎసి జిల్లా అధ్యక్షులు సడ్లపల్లి వెంకటేష్‌రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం ఆర్‌అండ్‌బి అతిథిగృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రశాంతతకు మారుపేరుగా వున్న హిందూపురాన్ని హత్యలు, కుట్రలతో కొందరు కలుషితం చేస్తున్నారని హిందూపురంలో పోలీసులు ఒక మాజీ సమన్వయకర్తకు రక్షణ కల్పించపోతే సామాన్య ప్రజలకు ఎలా భద్రత కల్పిస్తారని ప్రశ్నించారు. రాష్ట్ర ప్రభుత్వం రామకృష్ణారెడ్డి కుటుంబాన్ని ఆదుకోవాలని ఈ సందర ్భంగా డిమాండ్ చేశారు. హత్యకేసులో రామకృష్ణారెడ్డి కుటుంబానికి న్యాయం జరగకపోతే ప్రత్యక్ష ఆందోళనకు దిగుతామని హెచ్చరించారు.

ఉపాధి పనుల్లో అక్రమాలు జరిగినట్లు ప్రజా వేదికలో వెల్లడి

- అధికారులు, ప్రజాప్రతినిధులు, ఉపాధి మేట్లు లేకుండానే సభ నిర్వహణ

ప్రజా వేదికలో వివరాలు వెల్లడిస్తున్న సామాజిక తనిఖీ అధికారులు

కొత్తచెరువు, అక్టోబర్ 22, ప్రభాతవార్త : మండల వ్యాప్తంగా 15 పంచాయతీలలో పిఆర్, ఎస్ఎస్ఎ 9.5కోట్ల నిధులతో 2020-21, 2021-22 ఆర్థిక సంవత్సరాల మధ్య జరిగిన మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం పనులు, పంచాయతీ రాజ్ పనులు, హార్టికల్చర్ తదితర వాటికి సంబంధించిన పనులపై 14, 15వ సామాజిక తనిఖీలు నిర్వహించి శనివారం స్థానిక ఎంపిడిఓ కార్యాలయం ప్రాంగణంలో ప్రజావేదిక నిర్వహించారు. ఈ ప్రజా వేదికకు ముఖ్యఅతిథులుగా ఉపాధిహామీ పథకం ప్రాజెక్టు డైరెక్టర్ రామాంజినేయులు, ఎపిడి రఘునాథ్ రెడ్డి, జిల్లా విజిలెన్స్ అధికారి రమణారెడ్డి, ఎంపిపి గాయత్రి, ఎస్‌వైడి ఎవిఓలు పక్కీరప్ప, రాజ్‌కుమార్‌లు, ఎపిడి నాగిరెడ్డి, ఎస్ఆర్‌పి బి.తులసీనాయక్ తదతరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సామాజిక తనిఖీ నందు జరిగిన అవకతవకలపై డిఆర్‌పిలు వివిధ అంశాలను వెల్లడించారు. ఇందులో హార్టికల్చర్, అవెన్యూ ప్లానిటేషన్, నేమ్ బోర్డుల ఏర్పాటు తదితర అంశాలలో భారీగా అక్రమాలు జరిగినట్లు తేటతెల్లమైందన్నారు. ఇవేకాక ఎంబుక్కుల నిర్వాహణ సరిగా లేకపోవడం, ఫారం ఫండ్‌లను సామాజిక తనిఖీలు ఉంటుందని తెలిసి కూడా పూడ్చి వేయడం, వివిధ రకాల రికార్డుల రిజిస్టర్లను నమోదు చేయకపోవడం, గణాంకాలలో తప్పిదాలు, జాబ్ కార్డుల యందు పేర్లు నమోదు చేయడం, తీసి వేయడం, ఎప్పటికప్పుడు అప్‌డేట్ చేయకపోవడం తదితర అంశాలను గుర్తించామన్నారు. హార్టికల్చర్ పనులలో దాదాపు 50 ఎకరాలకుపైగా చెట్లు పెట్టినట్లు బిల్లులు చేసుకున్నారే కానీ ఎక్కడా కూడా మొక్కలు పెంపకం చేపట్టిన దాఖలాలు లేవని, పూర్తి నిర్లక్ష్యంతో ఉన్నట్లు ప్రజావేదికలో వెల్లడించారు. అవెన్యూ ప్లానిటేషన్ నందు రోడ్లకు ఇరువైపులా మొక్కలు నాటి వాటిని సంరక్షించాల్సి ఉండగా, వాటికి బిల్లులు చేసుకున్నారే తప్ప, ఎక్కడా కూడా వాటి సంరక్షణ చేపట్టిన దాఖలాలు లేవన్నారు. మండల వ్యాప్తంగా హార్టికల్చర్, ఉపాధి హామీ పనులకు నేమ్ బోర్డులను ఏర్పాటు చేయాల్సి ఉండగా, ఎపిఓ నిర్లక్ష్యంగా వ్యవహరించడ పట్ల ఉన్నతాదికారులు ఆగ్రహం వ్యక్తం చేశారు. 20 రోజుల లోపు పనులు జరిగిన ప్రాంతాల్లో మొత్తం అక్రమాలపై రికరీ చేయించనున్నట్లు పిడి రామాంజినేయులు తెలిపారు. కాగా రెండు మూడు రోజులలో ఈ క్రమాలకు సంబంధించిన పూర్తి స్థాయిగణాంకాలను వెల్లడించనున్నట్లు ఆయన తెలియజేశారు. అయితే మండల స్థాయి అధికారులైన ఎంపిడిఓ, తహశీల్దార్, ప్రజాప్రతినిధులైన సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, ఉపాధి హామీ మేట్లు, తదితర అధికారులు, ప్రజలు లేకుండా ఈ సామాజిక తనిఖీల ప్రజా వేదిక నిర్వహించడం గమనార్హం.

అర్హులందరూ ఓటరునమోదు చేసుకోండి

పుట్టపర్తిరూరల్, అక్టోబర్ 22, ప్రభాతవార్త : ఎమ్మెల్సీ ఎన్నికలకు అర్హులైన అభ్యర్థులందరూ ఓటరు నమోదు చేసుకోవాలని శ్రీసత్యసాయి జిల్లా కలెక్టర్ బసంత్‌కుమార్ ఒక ప్రకటనలో కోరారు. ఉపాధ్యాయులు, గ్రాడ్యుయేట్స్ ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా ప్రతి ఒక్కరూ ఓటరు నమోదు చేసుకోవాలన్నారు. ఆదివారం నుండే ఆయా నియోజకవర్గ డివిజన్ ప్రధాన కేంద్రాలలో మరియు తహశీల్దార్ కార్యాలయాల్లో ఫారం 18, ఫారం 19 అందుబాటులో ఉంటాయన్నారు. కావున అర్హులైన అభ్యర్థులందరూ ఓటు హక్కు పొందాలని కలెక్టర్ కోరారు.

స్వచ్ఛ సంకల్ప కార్యక్రమంపై పారిశుద్ధ్య కార్మికులకు అవగాహన

-మునిసిపల్ చైర్ పర్సన్ పొరాళ్ల శిల్ప

కార్మికులకు అవగాహన కల్పిస్తున్న దృశ్యం

రాయదుర్గం టౌన్, అక్టోబర్ 22 ప్రభాతవార్త

ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రతిష్టాత్మకంగా స్వచ్ఛ సంకల్ప క్లీన్ క్లాప్ కార్యక్రమంలో భాగంగా శనివారం రాయదుర్గం పట్టణంలోని రాయదుర్గం మునిసిపల్ పాత కార్యాలయంలో చైర్ పర్సన్ పొదరాళ్ళ శిల్ప ఆధ్వర్యంలో మునిసిపల్ కమిషనర్ వి. దివాకర్‌రెడ్డి లు సమావేశం నిర్వహించి వార్డు వాలంటీంటర్లకు పారిశుద్ధ్య కార్మికులకు తడి, చెత్త పొడి చెరత్త , ప్రమాదకర చెత్త వేరు చేయుటపై ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వార ఉడ కౌన్సిలర్ శ్రీనివాసరెడ్డి, శానటరీ ఇన్ స్పెక్టర్ వైవి. రవీంద్ర, హెల్త్ అసిస్టెంట్ జగదీష్, వార్డు ఇంచార్జ్ శ్రీరామ్‌రెడ్డి, శానటరీ సచివాలయ సిబ్బంది, వార్డు వాలంటీర్లు, పారిశుద్ధ్య కార్మికులు పాల్గొన్నారు.

రాయదుర్గం కోట ముఖద్వారం పరిశీలించాలి

-జిల్లా కలెక్టర్ ఆదేశాలు

రాయదుర్గం, అక్టోబర్ 22 ప్రభాతవార్త

రాయదుర్గం కోట ముఖ ద్వారాన్ని పరిశీలించాలని జిల్లా కలెక్టర్ నాగలక్ష్మీ పురావస్తుశాఖ అధికారులు కళ్యాణదుర్గం ఆర్డీవోను ఆదేశిస్తూ లేఖ రాశారు. జూన్ నెలలో రాయదుర్గం పురపాలక సంఘం మాజీ ఉపాధ్యక్షుడు బండి జయరాములు, ప్రధాన మంత్రికి శిథిలావస్థలో రాయదుర్గం కోట ముఖద్వారం చేరుకుందని పరిశీలిన చేపట్టి బాగు చేయించాలని లేఖ రాశారు. దీంతో అక్కడ నుంచి కలెక్టర్ కార్యాలయంకు రావడంతో జిల్లా కలెక్టర్ నాగలక్ష్మీ ద్వారం పరిశీలించి పురావస్తుశాఖ, ప్రదర్శన శాల సహాయ సంచాలకులకు ఆర్డీవో తహశీల్దార్ లకు ఆదేశించారు.

అక్రమంగా మద్యం అమ్మితే కఠిన చర్యలు

-ఎస్ఐ ప్రదీప్ కుమార్

వివరాలు వెల్లడిస్తున్న రూరల్ ఎస్సై ప్రదీప్‌కుమార్

ధర్మవరం క్రైం, అక్టోబర్ 22 ప్రభాతవార్త

అక్రమంగా మద్యాన్ని తరలించినా, విక్రయించినా వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తప్పవని ధర్మవరం రూరల్ ఎస్సై ప్రదీప్‌కుమార్ హెచ్చరించారు. మండలంలోని చింతలపల్లి గ్రామంలో అక్రమంగా మద్యం అమ్ముతున్న ఓ వ్యక్తిని అరెస్టు చేసి మద్యాన్ని స్వాధీనం చేసుకున్నట్లు శనివారం ఆయన విలేకర్లకు తెలిపారు. రాబడిన సమాచారం మేరకు శనివారం చింతలపల్లి గ్రామంలో ఓచిల్లర దుకాణంలో సోదాలు నిర్వహించగా 18 మద్యం బాటిళ్లు లభ్యమయ్యాయన్నారు. వీటిని విక్రయిస్తున్న పతకమూరిహరిపై కేసు నమోదు చేసుకుని మద్యం స్వాధీనంచేసుకుని రిమాండ్‌కు తరలించామన్నారు. ఈ తనిఖీల్లో ఏఎస్ఐ తిరుపాల్, వెంకటరమణ, నాగరాజు, చెత్రునాయక్, వెంకటేష్, మాబూ హుస్సేన్, హోంగార్డు రాజశేఖర్, తదితరులు పాల్గొన్నారు. సిఐ మన్సూరుద్దీన్ సిబ్బందిని అభినందించారు.

17 బాటిళ్ల అక్రమ మద్యం

స్వాధీనం చేసుకున్న మద్యాన్ని చూపుతున్న పోలీసులు

తాడిమర్రి, అక్టోబర్ 22 ప్రభాతవార్త : తాడిమర్రి గ్రామానికి చెందిన చాకలి నారాయణస్వామి అనే యువకున్ని అరెస్టు చేసి అతని వద్ద నుంచి 17 బాటిళ్ల మద్యాన్ని స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై లక్ష్మీనారాయణ

ఎలక్ట్రికల్ ట్రై సైకిల్‌ను రూపొందించిన పివికెకె ఐటి ఈఈఈ విద్యార్థులు

విద్యార్థులను అభినందిస్తున్న చైర్మన్ పల్లె కిషోర్

అనంతపురం, అక్టోబర్ 22 ప్రభాతవార్త బ్యూరో

స్థానిక రుద్రం పేట, అనంతపురం పివికెకె ఇంజినీరింగ్ కళాశాలలో ఎలక్ట్రికల్ ఇంజినీరింగ్ చివరి సంవత్సరంచదువుతున్న జగదీష్, ముస్కిన్‌వాలి, బాలాజీ, రాజు అనే విద్యార్థులు అసిస్టెంట్ ప్రొఫెసర్ అనిల్‌కుమార్ పర్యవేక్షణలో ఎలక్ట్రికల్ ట్రై సైకిల్‌ను రూపొందించారు. ఈ సందర్భంగా ఈఈఈ విభాగాధిపతి మహేష్ మాట్లాడుతూ.. ఎలక్ట్రిక్ వాహనాల అభివృద్ధి దిశగా ముగ్గురు వ్యక్తులు ప్రయాణించడానికి వీలుగా ఈ కాలుష్య రహితట్రై సైకిల్ రూపొందించామని, ఒక్కసారి రీచార్జ్ చేస్తే 100 కిలోమీటర్లు ప్రయాణించ వచ్చని, అలాగే దొంగతనాలు జరగకుండాయాంటీ థెఫ్ట్, అలారం సెక్యురిటీతో పాటు రివర్స్ గేర్ మొదలగు ప్రత్యేకతలతో రూపొందించామని తెలిపారు. విద్యార్థులను కళాశాల చైర్మన్ పల్లెకిషోర్, యాజమాన్య ప్రతినిధి శ్రీకాంత్‌రెడ్డి, ప్రిన్సిపాల్ డా.బండి రమేష్‌బాబు, డిప్లమో కళాశాల ప్రిన్సిపాల్ వైభవ్ తదితరులు అభినందించారు.

నూతన కమిటీ ఎన్నిక

అనంతపురం, అక్టోబర్ 22 ప్రభాతవార్త

సిఐటియు నూతన నగర కమిటీ సభ్యులు

అనంతపురం నగర మున్సిపల్ ఉద్యోగ కార్మిక సంఘం సిఐటియు అనుబంధం. నూతన నగర కమిటీ ఎన్నిక నగర కార్యదర్శి కామ్రేడ్ లక్ష్మినారాయణ అధ్యక్షతను పాట ఊరు తాడిపత్రి బస్టాంట్ వాటర్ ట్యాంక్‌ప్రాంగణంలో జరిగిన సమావేశానికి ముఖ్య అతిథులుగా సీఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి నాగేంద్రకుమార్, నగర న్యూ, ఓల్డ్ టౌన్ కార్యదర్శులు వెంకట నారాయణ, మూర్తుజా, అధ్యక్షులు గురు రాజా, మున్సిపల్ లక్ష్మినరసమ్మ, మంత్రి వరలక్ష్మి హాజరై మాట్లాడుతూ.. కార్మికుల అందరి సమక్షంలో సర్కిల్ వారిగా కమిటీ సభ్యులను ఎంపిక చేయడం జరిగింది. నగర ఆఫీస్ బేరర్స్‌గా 19 మంది సభ్యులను ఎంపిక చేయడం జరిగింది. అధ్యక్షులుగా బండారు ఎరిస్వామి, ప్రధాన కార్యదర్శిగా ఎటిఎం నాగరాజు, కోశాధికారి సాకే తిరుమలేష్‌ను మొత్తం కార్మికులందరూ ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు కార్మికులు అందరూ పాల్గొనడం జరిగింది.

ఉరుముల కళాకారులకు పెన్షన్ మంజూరుచేయాలి

సమావేశంలో మాట్లడుతున్న జడ్పిటీసీ నీలం భాస్కర్

బుక్కరాయసముద్రం అక్టోబర్ 22 ప్రభాతవార్త

అనంతపురంలోని జిల్లా పరిషత్ లో శనివారం జరిగిన గ్రామీణ అభివృద్ధి శాఖ స్థాయి సంఘం కమిటీ సమావేశంలో బుక్కరాయసముద్రం జడ్పిటీసీ నీలం భాస్కర్ మాట్లడుతు రాష్ట్రంలోని 26 జిల్లాలలో కల్లా అనంతపురం,సత్యసాయి జిల్లాలో మాత్రమే ఉరుముల కళాకారులు ఉన్నారు.వీరు ఎన్నో సంవత్సరాలుగా కళాకారుల పెన్షన్ కోసం ఎదురు చూస్తున్నా తరుణంలో త్వరగాతిన ఉరుముల కళాకారులలో అర్హులైన వారందరికి పెన్షన్ మంజూరుచేయాలన్నారు.వారితోపాటు డప్పు కళాకారులకు ఉన్న టెక్నికల్ సమస్యను తొలగించి డప్పు కళాకారులకు పెన్షన్ మంజూరు చేయాలని జిల్లాపరిషత్ చేర్మన్ బోయ గిరిజమ్మ ను కోరడమైనది.ఈ మధ్య కురిసిన బారీవర్షలకు రైతన్నలు ఏర్పాటుచేసుకున్న వంకలు చెక్‌డ్యాములు పూర్తిగా దెబ్బతిన్నాయి వాటిస్థానంలో కొత్తవి నిర్మించి నీటిని వృదాకాకుండ తగుచర్యలుతీసుకోవాలని తెలియజేశారు.

ఉప్పరపల్లి రోడ్డు మరమ్మత్తు

రోడ్డు మరమ్మతులు చేస్తున్న దృశ్యం

అనంతపురం రూరల్,అక్టోబర్22 ప్రభాతవార్త:

అనంతపురం రూరల్ మండలం ఉప్పరపల్లి పంచాయితీ పరిధీలోని రోడ్డు ఇటీవల కురిసిన వర్షాలకు పెద్ద గుంతలు పడ్డాయి.గ్రామ నుంచి టౌన్‌కు టౌన్ నుంచి గ్రామానికి వచ్చే ప్రజలకు తీవ్ర ఇబ్బందిగా మారి ఇబ్బందులు పడుతుండడంతో ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి ఆదేశాల మేరకు గ్రామ సర్పంచ్ సావిత్రీ శ్రీనివాసులు స్పందించి మట్టీని తోలించి గుంతలు పడిన రోడ్డు మరమ్మతులు చేయించారు.

అక్రమాలను ప్రశ్నిస్తే విద్యార్థులకు సీట్లు ఇవ్వరా?

- విద్యార్థుల పట్ల ఎస్ఎస్‌బిఎన్ కళాశాల యాజమాన్యం మొండి వైఖరి వీడాలి

మోకాళ్లపై నిరసన తెలియజేస్తున్న ఐక్య విద్యార్థి సంఘాల నాయకులు

అనంతపురం న్యూటౌన్, అక్టోబర్ 22 ప్రభాతవార్త

ప్రభుత్వం ఎస్ఎస్‌బిఎన్ డిగ్రీ కళాశాలలో చేరడానికి సిటు అలాట్‌మెంట్ చేసిన అశోక్, సందీప్‌రెడ్డిలకుయాజమాన్యం సీట్లు ఇవ్వకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని, వారికి వెంటనే సీట్లు కేటాయించాలని, విద్యార్థుల పట్ల ఎస్ఎస్‌బిఎన్ డిగ్రీ కళాశాల యాజమాన్యం నిర్లక్ష్య వైఖరిని నిరసిస్తూ ఐక్య విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలోనినాదాలు చేశారు. ఈ సందర్భంగా వారు అంబేద్కర్ విగ్రహం ఎదుట మోకాళ్లపై కూర్చిని నిరసన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శి ఇ.కుళ్లాయిస్వామి, జి.చిరంజీవి, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి సూర్యచంద్ర బిసి, ఎస్సీ, ఎస్టీ మైనార్టీ జిల్లా కార్ధయర్శి సురేష్, ఎఐఎస్ఎఫ్ నాయకులు ఉమామహేష్, వంశీ, ఆనంద్, వంశీ, కార్తిక్, ఎస్ఎఫ్ఐ నాయకులు రిషి, బాధిత విద్యార్థులు అశోక్, సందీప్‌రెడ్డి పాల్గొన్నారు.

ఉపాధ్యాయులు పేర్లను ఓటరు జాబితాలో నమోదు చేసుకోవాలి : డిఇఓ

అనంతపురం న్యూటౌన్, అక్టోబర్ 22 ప్రభాతవార్త

ఆంధ్ర ప్రదేశ్ విధానమండలి ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల నిమ్తితం జిల్లాలో అన్ని ప్రభుత్వ యాజమాన్య ఉన్నత పాఠశాలలో పనిచేసే అర్హత గల ఉపాధ్యాయులు తమ పేరును ఓటరు జాబితాలో తప్పని సరిగా నమోదు చేసుకోవాలని జిల్లా విద్యాశాఖ అధికారి శామ్యూల్ ఒక ప్రకటన ద్వారా తెలియజేశారు. ప్రైవేట్ యాజమాన్యాల పాఠశాలలోని ఉపాధ్యాయులు గత 6 సంవత్సరాలలో 3 సంవత్సరాలు ప్రైవేట్ ఉన్నత పాఠశాలలో నపిచేసి ఉండవలెను. ఈ అర్హతలు కలిగిన వారు సంబంధిత పాఠశాల యాజమాన్యం నుంచి సర్వీసు సర్టిఫికెట్ పొంది అందుకు సంబంధించిన అటెండెన్స్, అక్విటెన్స్ రిజిస్ట్రర్, పిఎఫ్ నెంబర్ తదితర వివరాలతో వెరిఫికేషణ్ చేయించుకుని, జిల్లా విద్యాశాఖ అధికారి వారిచే కౌంటర్ సంతకం పొంది ఓటరు జాబితాలో తమ పేరును నమోదు చేయించుకోవాలని తెలియజేశారు.

సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లండి

- సోషల్ మీడియా కోఆర్డినేటర్లకు సూచించిన ఎమ్మెల్యే అనంత

ఎమ్మెల్యేకి బొకేను అందిస్తున్న సోషియల్ మీడియా కోఆర్డినేటర్లు

అనంతపురం సిటీ, అక్టోబర్ 22 ప్రభాతవార్త

ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేస్తున్న ప్రజా సంక్షేమ పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి సోషల్ మీడియా సభ్యులకు సూచించారు. ఇటీవల నూతనంగా అర్బన్ నియోజకవర్గ సోషల్ మీడియా కన్వీనర్‌గా నియమితులైన గోళ్ల శ్రావణ రెడ్డి కోకన్వీనర్‌గా నియమితులైన సాయి ప్రవళ్లిక, రాజు, జీలాన్, ప్రసాద్‌లు శనివారం అనంత వెంకటరామిరెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్చాలు అందించారు. తమ నియామకానికి కృషి చేసినందుకు వారు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు ప్రభుత్వంపై ప్రతిపక్షాల కుట్రలను కూడా సోషియల్ మీడియా ద్వారా ప్రజల్లోకి తీసుకెళ్లాలని ఈ సందర్భంగా సూచించారు.

ఎంఎల్‌సి అభ్యర్థిగా వెన్నపూస రవీంద్రారెడ్డిని ఆదరిద్దాం

మాట్లాడుతున్న వెన్నపూస రామ్‌రెడ్డి

నార్పల, అక్టోబర్ 22 ప్రభాతవార్త

పశ్చిమ రాయలసీమ వైఎస్ఆర్ పట్టభద్రుల ఎంఎల్‌సి అభ్యర్థిగా పోటీ చేస్తున్న వెన్నపూస రవీంద్రారెడ్డిని ఆదరిద్దామని వైకాపా నాయకులు వెన్న పూస రామ్‌రెడ్డి పేర్కొన్నారు. శనివారం ఆయన మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లోని ఉపాధ్యాయులతో భోజన విరామ సమయంలో సమావేశమై రవీంద్రారెడ్డికి ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పల్లె భాస్కర్‌రెడ్డి, పామిడి పరమేశ్వర్‌రెడ్డి, ధనుంజయరెడ్డి, సత్తార్‌బాష, రమణ, తదితరులు పాల్గొన్నారు.

మాంటిస్సోరీలో రెడ్‌ఫెస్ట్

అనంతపురం న్యూటౌన్, అక్టోబర్ 22 ప్రభాతవార్త

రెడ్‌ఫెస్ట్‌లో వివిధ వేషధారణల్లో చిన్నారులు

స్థానిక సంగమేష్ నగర్‌లో మాంటిస్సోరి పాఠశాలలో నర్సరీ, కెజి చిన్నారులకు రెడ్ ఫెస్ట్ అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమాన్ని పురస్కరించు కుని పాఠశాల ప్రాంగణాన్ని, తరగతి గదులను ఎరుపు రంగు బూరలు, పువ్వు లు, బొమ్మలు తదితర వస్తువులతో సుందరంగా అలంకరించారు. ప్రకృతిలో సహజంగా ఎరువు రంగులో లభించే వివిధ రకాల పూలు, పండ్లు, కూరగాయలు మొదలగు వాటిని చిన్నారులకు పరిచయం చేయడం కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్య మని పాఠశాల కార్యదర్శి కె.మాధవి తెలియజేశారు. ఈ కార్య క్రమంలో చిన్నా రులు ఎరువు రంగు దుస్తులు ధరించి ఉత్సాహంగా పాల్గొన్నారు. పాఠశాల కర స్పాండెంట్ సి.సూర్యనారాయణరెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేసి ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ కె.పద్మావతి, విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

వైదేహి హస్పిటల్ సహకారం నిరుపేదల పాలిట వరం

కదిరి, అక్టోబర్ 22, ప్రభాతవార్త

సమావేశంలో మాట్లాడుతున్న గుడిసే దేవానంద్

దళిత చైతన్య సమితి ఆధ్వర్యంలో వైదేహి సూపర్ స్పెషాలిటి ఆసుపత్రి బెంగళూరు వారి సహకారంతో ఎస్టీ హస్టల్ ప్రాంగణంలో శనివారం నిర్వహించిన ఉచిత వైద్యశిబిరం నిరుపేదల పాలిట వరంగా మారిందని రాష్ట్ర బిజేపి ఎస్సీ మోర్చా అధ్యక్షులు గుడిసే దేవానంద్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా పలువురు రోగులకు వైదేహి అసుపత్రి వైద్యులు చికిత్సలు నిర్వహించి ఉచితంగా మందులు అందచేశారు. ఈ కార్యక్రమంలో రాయలసీమ ఎమ్మెల్సీ అభ్యర్థి రాఘవ, స్టేట్ కో కన్వీనర్ కపిలేశ్వరయ్య, ఇంచార్జ్ బ్రహ్మం, సిఐ తమ్మిశెట్టి మధులు పాల్గొని ఉచిత వైద్యశిబిరం గురించి మాట్లాడారు.

అన్నదాన పథకానికి ఓడిసి వాసుల విరాళం

ఆలయ చైర్మెన్‌కు విరాళం అందచేస్తున్న నరేంద్రనాథ్‌రెడ్డి

కదిరి టౌన్, అక్టోబర్ 22, ప్రభాతవార్త

ప్రముఖ ప్రసిద్ధిగాంచిన ఖాద్రీ లక్ష్మినరసింహాస్వామి నిత్యఅన్నదాన పథకానికి ఓడీచెరువు మండలం కొండకమర్ల పంచాయితీ పరిధిలోని శేషయ్యగారిపల్లికి చెందిన నరేంద్రనాథ్‌రెడ్డి, సుజాత కుటుంబ సభ్యులు నిత్యాన్నదాన పథకానికి శనివారం రూ 100116 విరాళంగా ఇచ్చారు. ఈవిరాళాన్ని ఆలయ కమిటీ చైర్మెన్ జెరిపిటి గోపాలక్రిష్ణతో పాటు పాలక మండలి సమావేశంలో సమర్పించారు. అనంతరం వారిని అభినందిస్తూ స్వామివారి, అమ్మవార్ల ఆలయాల్లో ప్రత్యేక పూజలను చేయించి స్వామి వారి చిత్రపటం, శేషవ స్త్రం, తీర్థప్రసాదాలను అందచేశారు.

25న ఆలయాల మూసివేత

నార్పల, అక్టోబర్ 22 ప్రభాతవార్త

మండలంలోని గూగూరు గ్రామంలో వెలసిన శ్రీగూగూడు కుళ్లాయిస్వామి, శ్రీఆంజనేయస్వామి దేవాలయాలను ఈ నెల 25వతేదీన మూసివేస్తున్నట్లు శ్రీగూగూడు కుళ్లాయిస్వామి దేవస్థానం చైర్మన్ పి.శంకర్‌రెడ్డి, ధర్మకర్త మండలి సభ్యులు వి.రాజశేఖర్, ఆలయ కార్యనిర్వహణాధికారి శోభ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 25వతేదీ సూర్యగ్రహణం కారణంగా దేవాలయాలను ఉదయం 6 నుండి 26వతేదీ ఉదయం వరకు మూసివేయడం జరుగుతుందన్నారు. 26వతేదీ బుధవారం ఉదయం ఆలయం శుద్ధి సంప్రోక్షణ అనంతరం భక్తులను స్వామివారి దర్శనానికి అనుమతిస్తామన్నారు. కావునా భక్తులు గమనించాలని వారు కోరారు.

పారిశుద్ధ్య సమస్యలను పరిష్కరించాలి

-20వ డివిజన్ టిడిపి ఇన్‌చార్జ్ డాక్టర్ పిఎం.లక్ష్మిప్రసాద్

అధికారులకు వినతిపత్రం అందజేస్తున్న టిడిపి నేతలు

అనంతపురం అర్బన్, అక్టోబర్ 22 ప్రభాతవార్త

నగరంలోని 20వ డివిజన్ పరిధిలో పారిశుద్ధ్య సమస్యను పరిష్కరించాలని మౌలిక సదుపాయాలు కల్పనకు కృషి చేయాలని 20వ డివిజన్ టిడిపి ఇన్‌చార్జ్ డాక్టర్ పిఎం లక్ష్మిప్రసాద్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అనంతపురం అర్బన్ మాజీ ఎమ్మెల్యే వైకుంఠం ప్రభాకర్‌చౌదరి ఆదేశాల మేరకు శనివారం స్థానిక టీడీపీ నాయకులతో కలిసి కాలనీలో పర్యటించారు. స్థానికులతో కలిసి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. గత వారం రోజులుగా కురిసిన భారీ వర్షాలకు పలు కాలనీల్లో రోడ్ల మీద గుంతలు ఏర్పడి వరద నీరు డ్రైనేజీ మురుగు నీరు చేరి విష జ్వరాలు ప్రబలి ప్రజల అనారోగ్యం పాలవుతున్నారని పేర్కొన్నారు. ప్రభుత్వం, ఎమ్మెల్యే, మున్సిపల్ అధికారులు కాలనీలను పర్యటించి పారిశుద్ధ్య సమస్యను మౌలిక సదుపాయాలను కల్పించాలని డిమాండ్ చేశారు. అనంతరం స్థానికులతో కలిసి నగర పాలక సంస్థ అధికారులకు వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ బిసి సెల్ ప్రధాన కార్యదర్శి పోతుల లక్ష్మి నరసింహా, టీడీపీ నగర కార్యదర్శి చెరుకు తోట పవన్‌కుమార్, క్లస్టర్ మహేష్ తదితర టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

రైతుల సంక్షేమమే సిఎం జగన్ ధ్యేయం

అనంతపురం రూరల్, అక్టోబర్ 22 ప్రభాతవార్త:

పప్పుశెనగ విత్తానాలు పంపిణీ చేస్తున్న దృశ్యం

రాష్ట్రంలోని రైతుల సంక్షేమమే ద్యేయంగా సిఎం జగన్ ముందుకు పోవడం జరుగుతుందని కట్టకిందపల్లి సర్పంచ్ బోనగిరి శోభవరప్రసాద్ రెడ్డి, ఎంపిపి వరలక్ష్మి ఈశ్వరయ్య,మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ గోపాల్ రెడ్డి తెలిపారు. శనివారం అనంత రూరల్ మండల పరిధీలోని కట్టకిందపల్లి పంచాయితీలోని రైతు భరోసా కేంద్రంలో రైతులకు సర్పంచ్ బోనగిరి శోభవరప్రసాద్‌రెడ్డి,ఎంపిపి వరలక్ష్మి ఈశ్వరయ్య,మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ గోపాల్‌రెడ్డి,వ్యవసాయశాఖ అధికారి వెంకటేశ్వరప్రసాద్ సబ్సిడీ పప్పుశెనగ విత్తానాలను రైతులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలోని రైతుల సంక్షేమం కోసం సిఎం వైఎస్.జగన్, ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డిలు కృతనిశ్చయంతో పని చేస్తూరైతుల అభివృద్ధే లక్ష్యంగా ముందుకు సాగడం జరుగుతుందన్నారు. గతంలో రైతులు సబ్సిడీ పప్పుశెనగ విత్తానాలు తీసుకోవాలంటే తీవ్ర ఇబ్బందులు పడేవారని కానీ నేడు అలా కాకుండా ప్రతి గ్రామంలో రైతు భరోసా కేంద్రాలు ఏర్పాటు చేయడంతో ఏ గ్రామంలోని రైతులు ఆ గ్రామంలోనే సబ్సిడీ పప్పుశెనగ విత్తానాలను తీసుకోవడం జరుగుతుందన్నారు.కావున ఈ అవకాశంను ప్రతి రైతు సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు. అనంతరం 100 మంది రైతులకు పప్పుశెనగ విత్తాన బస్తాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి సర్దార్ వలి,ఏపిఓ ప్రసాద్,నరేంద్రరెడ్డి,వైకాపా నాయకులు, ఉపసర్పంచ్, వార్డు సభ్యులు, సచివాలయ సిబ్బంది,వాలంటర్లీ, రైతులు పాల్గొన్నారు.

పట్టభద్రులకుఓటరు నమోదు

- తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి దండు శ్రీనివాసులు

పట్టభద్రులకు ఓటరు నమోదు రశీదు అందిస్తున్న దండు శ్రీనివాసులు

శింగనమల, అక్టోబర్ 22 ప్రభాతవార్త

పట్టభద్రులకు ఓటరు నమోదు కార్యక్రమాన్ని మండల పరిధిలోని వెస్ట్ నర్సాపురం గ్రామంలో శనివారం తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి దండు శ్రీనివాసులు ఆధ్వర్యంలో నిర్వహించారు. వెస్ట్ నర్సాపురం గ్రామ పంచాయితీ పరిధిలోని పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల ఎన్నికల్లో ఓటరు నమోదు కొరకు పెద్ద ఎత్తున యువత పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నేతలు దాసరి గంగాధర్, మాజీ ఎంపిటిసి కుళ్లాయప్ప, శ్రీనివాస్‌గౌడ్, జింకల వెంకటరమణ, ప్రసాద్, ఎం.ఆదినారాయణ, టిఎన్ఎస్ఎఫ్ బండి పరుశురామ్, బిసి సెల్ ప్రతినిధి బండి పరుశురామ్, జంగంశెట్టి నవీన్, బెస్త నారాయణస్వామి, దైవయత్నం, మహ్మద్‌గౌస్, ప్రసాద్‌నాయక్, నరసింహానాయక్, జనగాని శివ, నారాయణస్వామి, సలీమ్, రమేష్, నరసింహా, శివకుమార్, టైలర్ శీనా, పుల్లప్ప, లక్ష్మన్న, బండి ఆంజినేయులు, మురళీ, ఓబులేసు పాల్గొన్నారు.

విత్తన నాణ్యత కచ్చితంగా పాటించాలి

- జిల్లా వ్యవసాయ అధికారి చంద్రనాయక్

శింగనమల, అక్టోబర్ 22 ప్రభాతవార్త

విత్తన నాణ్యతను పరిశీలిస్తున్న జిల్లా వ్యవసాయ అధికారి

విత్తన నాణ్యత కచ్చితంగా పాటించాలని జిల్లా వ్యవసాయ అధికారి చంద్ర నాయక్ పేర్కొన్నారు. ఆయన శనివారం మండల పరిధిలోని లోలూరు గ్రామంలోగల శ్రీసాయి సీడ్స్ ఎంటర్‌ప్రైజస్‌ని ఏఓ చిన్నమ్మతో కలిసి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అన్ని రకాల రికార్డులను పరిశీలించారు. శుద్ధి చేసిన విత్తనాలు, శుద్ధిచేయని విత్తనాల గురించి సిబ్బందిని అడిగి వివరాలు తెలుసు కున్నారు. విత్తన పరిక్ష కొరకు శాంపిల్స్‌ని ఉంచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అన్ని రకాల రికార్డులు సక్రమంగా నిర్వహించాలని ఆయన పేర్కొ న్నారు. తరిమెల గ్రామంలో పత్తిపంట పంట కోత ప్రయో గాలపై ఎన్ఎస్ డిపార్ట్‌మెంట్ వారు రీ వెరిఫికేషన్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎస్ఓ హరినగేష్, ఏఈఓ అక్కమ్మ, ఎంపిఇఓ ఆదినారాయణ, రైతులు పాల్గొన్నారు.

మాతృశాఖకు సెక్టోరియల్స్, అసిస్టెంట్ సెక్టోరియల్స్

- ఉత్తర్వులు జారీ చేసిన జిల్లా కలెక్టర్

అనంతపురం న్యూటౌన్, అక్టోబర్ 22 ప్రభాతవార్త

వార్త ప్రభావం

అనంతపురం జిల్లా సమగ్రశిక్షలో మూడేళ్లు ఫారిన్ సర్వీస్ పూర్తి చేసుకున్న పలువురు సెక్టోరియల్స్, పలువురు అసిస్టెంట్ సెక్టోరియల్స్ అక్కడే కొనసాగేందుకు ప్రయత్నాలు సాగిస్తుండటంపై గత నెల 27న కొనసాగిస్తారా?...లేక కొనసాగిస్తారా?...! అనే శీర్షికతో కథనం ప్రచురితం అయ్యింది. ఈ కథనానికి సమగ్రశిక్ష డీపీసీ-డీఈవో కె.శామ్యూల్, ఏపీసీ కె.శామ్యూల్ స్పందించి మూడేళ్లు ఫారిన్ సర్వీస్ పూర్తి చేసుకున్న సెక్టోరియల్స్, అసిస్టెంట్ సెక్టోరియల్స్‌ను మాతృశాఖకు పంపించడానికి ఫైల్‌ను పంపించడంతో జిల్లా కలెక్టర్ అప్రూవల్ చేశారు. అందులో ప్లానింగ్ కోఆర్డినేటర్ మదన్‌మోహన్, ఐఈడీ జిల్లా కోఆర్డినేటర్ దివాకర్‌రెడ్డి, అసిస్టెంట్ అలెస్కో రామచంద్ర, అసిస్టెంట్ ఏఎంవో నాగరాజు, అసిస్టెంట్ జీసీడీవో కవిత, అసిస్టెంట్ సిఎంవో రాము, అసిస్టెంట్ అలెస్కో బాబు నాయక్ వున్నారు. వీరిని మంగళవారం రిలీవ్ చేసి వారి పోస్టులతో పాటు ఇతర ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయడానికి నోటిఫికేషన్ ఇస్తున్నట్లు డీపీసీ-డీఈవో, ఏపిసి తెలిపారు. ఖాళీ పోస్టుల భర్తీ ప్రక్రియను ఎలాంటి ఒత్తిడిలకు తలోగ్గకుండా నియమ, నిబంధనల ప్రకారంగానే పూర్తి చేస్తామని తెలిపారు.

పంట నష్టపోయిన వేరుశనగ రైతులను ఆదుకోవాలి

- రాప్తాడు నియోజకవర్గ యూత్ కన్వీనర్ వరప్రసాద్‌రెడ్డి.

అనంతపురం రూరల్, అక్టోబర్22 ప్రభాతవార్త:

సమావేశంలో మాట్లాడుతున్న బోనగిరి వరప్రసాద్‌రెడ్డి

ఇటీవల కురుసిన వర్షాలకు అనంత రూరల్ మండలం లోని గ్రామాల్లో వేరు శనగ పంట నష్టపోయిన రైతు లను ప్రభుత్వం ఆదు కోవాలని రాప్తాడు నియోజకవర్గ యూత్ కన్వీనర్ బోనగిరి వర ప్రసాద్ రెడ్డి వ్యవసాయశాఖ అధికారులను కోరారు. శనివారం అనంత రూరల్ మండలం కట్టకిందపల్లి గ్రామంలో రైతులకు పప్పుశెనగ విత్తానాలు పంపిణీ కార్యక్రమం వ్యవసాయశాఖ అధికారులు నిర్వహించారు.ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ బోనగిరి శోభ వరప్రసాద్‌రెడ్డి,ఎంపిపి వరలక్ష్మి ఈశ్వరయ్య,మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ గోపాల్‌రెడ్డి,రాప్తాడు నియోజకవర్గ యూత్ కన్వీనర్ బోనగిరి వరప్రసాద్‌రెడ్డి హాజరైయ్యారు.ఈ సందర్భంగా బోనగిరి వరప్రసాద్‌రెడ్డి మాట్లాడుతూ రూరల్ మండలంలోని అన్ని గ్రామాల్లో రైతులు వేచిన వేరుశెనగ పంట వర్షాల వలన నష్టపోవడం జరిగిందని లక్షల రూపాయలు పెట్టుబడి పెట్టి వేరుశనగ పంటను సాగు చేయడం జరిగిందని కాని పంట చేతికందే సమయంలో పంట దెబ్బ తినడంతో రైతులందరు తీవ్రంగా నష్టపోయి కనీసం పశువుల మేతకు కూడా పనికి రాకూడా పోయిందని కావున వేరుశనగ పంట నష్టపొయిన రైతులను అన్ని విధాన ఆదుకుని ప్రభుత్వం నుంచి వచ్చే సహాయ సహకారాలు అందించడం కోసం జిల్లా, మండల వ్యవసాయశాఖ అధికారులు కృషి చేయాలన్నారు.

రైతులకు సబ్సిడీ పప్పుశెనగ పంపిణీ

పప్పుశెనగను పంపిణీ చేస్తున్న యంపిపి,అధికారులు

ఆత్మకూరు అక్టోబర్ 22 ప్రభాతవార్త

మండల పరిధిలోని పి.యాలేరులో రైతు భరోసా కేంద్రంలో శనివారం రైతులకు సబ్సిడీ విత్తన పప్పుశెనగ పంపిణీ చేసినట్లు వ్యవసాయాధికారి పి.వెంకటేశ్వర ప్రసాద్ తెలియజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రబీలో సాగుచేసే పప్పుశెనగ విత్తనంను మండలానికి 170 క్వింటాలు కేటాయించారని తెలిపారు. పప్పుశెనగ కావాల్సిన రైతులు స్థానిక రైతు భరోసా కేంద్రం నందు సంప్రదించవలసిందిగా కోరారు.ఒక్క క్వింటా పూర్తి ధర 6456, 25 శాతం సబ్సిడీ పోను (రూ,1614) రైతు వాటా కింద రూ,4842లు చెల్లించాల్సి ఉంటుందన్నారు.ఈ కార్యక్రమంలో యంపిపి హేమలత,వైఎస్ యంపిపి నీలిమ,ఆత్మకూరు సర్పంచ్ వరలక్ష్మి,ఏఈఓ సుజిత, వైఎస్ఆర్ పార్టీ నాయకులు చంద్రశేఖర్,అతికిరెడ్డి,ఆర్‌బికె సిబ్బంది,రైతులు పాల్గొన్నారు.

కులాల,మతాల,ప్రాంతాల మధ్య చిచ్చుపెట్టడమే వైకాపా లక్ష్యమా...?

ప్రభుత్వ వ్యతిరేక విధానాలపై గిరిజన నాయకుల సమావేశం

ఆత్మకూరు అక్టోబర్ 22 ప్రభాతవార్త

బీసీలపై ప్రేమ ఉంటే రాష్ట్ర ప్రభుత్వం రాజ్యాంగపరంగా వారికి రావలసిన రిజర్వేషన్ కల్పించాలి అంతేగాని కులాల,మతాల,ప్రాంతాల మధ్య చిచ్చు పెట్టడం సరికాదని గిరిజన నాయకుడు గుజ్జల వెంకటేసు హెచ్చరించారు. బోయలను ఎస్టీలో చేర్చుటకుగాను ప్రభుత్వం ఏర్పాటుచేసిన కమీషన్‌ను వ్యతిరేకిస్తు మండల పరిధిలోని వై.కొత్తపల్లిలో పలువురు గిరిజన నాయకులు ఏర్పాటుచేసిన సమావేశం పలువురు గిరిజన నాయకులు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి కులాల మధ్య చిచ్చుపెట్టి రాజకీయంగా లబ్ధిపొందాలని చూడడం నీచమైన చర్యని మండిపడ్డ

సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ

- ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి

గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ప్రజలతో మాట్లాడుతున్న కాపు రామచంద్రారెడ్డి

కణేకల్లు, అక్టోబర్ 22 ప్రభాతవార్త

మండలంలోని గడుచేడు గ్రామ సచివాలయం పరిధి లో శనివారం ప్రభుత్వ విప్, వైఎస్ఆర్‌సిపి అనంతపురం జిల్లా అధ్యక్షులు, జిల్లా అభివృద్ధి మండలి చైర్మన్, రాయదుర్గం శాసనసభ్యులు కాపు రామచంద్రారెడ్డి ఆధ్వ ర్యంలో గడపగడపకు మన ప్రభుత్వం నిర్వహించారు. ఈ సందర్భంగాకాపు రామచంద్రారెడ్డి గ్రామంలోని ప్రతి గడపకు వెళ్లి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను వివరించారు. అనంతరం లబ్దిదారులకు ప్రభుత్వం అందజేసిన కరపత్రాలను అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు సకాలంలో అందుతున్నాయని, మునుపటి ఏ ప్రభుత్వాలు చేయని విధంగా ఇంటి దగ్గరికే సంక్షేమ పథకాలు వస్తున్నాయని ప్రజలు సంతోషం వ్యక్తపరిచారు. ఈ కార్యక్రమంలో టౌన్ కన్వీనర్ కేశవరెడ్డి, జడ్పిటిసి డి.పద్మావతి, ఎంపిపి సంధ్య, జక్కలవడికి సర్పంచు హనుమంతరెడ్డి, శారదమ్మ, రాయదుర్గంమార్కెట్‌యార్డు వైస్ చైర్మన్ ఎండ్రకాయల వన్నూరప్ప, మాజీ జడ్పిటిసి నాగిరెడ్డి, మాజీ పిఏసిఎస్ అధ్యక్షులు మారంపల్లి మారెన్న, ఎంపిటిసి రామిరెడ్డి, గోపాలపురం సర్పంచు ప్రకాస్, ఎర్రగుంట రామ్‌రెడ్డి, కోఆప్షన్ సభ్యుడు చిన్న సర్మస్, కణేకల్ యువరాజ్‌రెడ్డి, గంగాపురం ముత్తు, ఎంపిటిసి కలందర్, వైఎస్ఆర్‌సిపి నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు, తహశీల్దారు, ఎంపిడిఓ తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

జగనన్న పాదయాత్రలో ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చుతున్నాం... - ఎమ్మెల్యే

తనకల్లు, అక్టోబర్ 22, ప్రభాతవార్త:

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా శనివారం మండల పరిధిలోని మల్రెడ్డిపల్లి గ్రామ సచివాలయ పరిధిలోని ఎర్రగుంటపల్లి, బాబేనాయక్ తండా, గుర్రంబైలు, ఎర్రబల్లి గ్రామాల నందు సర్పంచ్ శైలజ ఆధ్వర్యంలో కదిరి ఎమ్మెల్యే డాక్టర్ పివి సిద్దారెడ్డి గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఎమ్మెల్యేకు ప్రజలు పూలమాలలతో ఘనస్వాగతం పలికారు. ఎమ్మెల్యే గ్రామంలో గల ప్రతి గడపను సందర్శించి ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి చేపట్టిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పివి సిద్దారెడ్డి ప్రజలకు అప్యాయంగా పలకరిస్తూ గ్రామంలో గల ప్రజా సమస్యలను తెలుసుకొని అధికారులతో మాట్లాడి పరిష్కరించదగ్గ వాటిని అక్కడికక్కడే పరిష్కరించి, పరిష్కారం కానటువంటి సమస్యలను త్వరితగతిన పరిష్కరించే విధంగా ఆదేశాలు జారీ చేశారు. అక్కడక్కడ మిగిలిపోయిన సిసి రోడ్లను ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా వాటిని కూడా వెంటనే చేయిస్తామని తెలిపారు. ముఖ్యమంత్రి దాదాపు 33 రకాలైన సంక్షేమ పథకాలను తీసుకువచ్చి ప్రజలకు మేలు చేసే కార్యక్రమాలు చేపట్టారన్నారు. ఈ సంక్షేమ పథకాలు ప్రజలు ఎంతవరకు చేరువయ్యాయో తెలుసుకునేందుకే గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని చేపట్టారన్నారు. తాను పాదయత్రలో ఇచ్చిన హామీలను గడిచిన మూడు సంవత్సరాల కాలంలోనే 98.5 శాతం పూర్తి చేసి ప్రజలకు అందించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ పూల నరసింహులు, ఈఓఆర్‌డి ఆనందయ్య, తహసిల్దార్ మధునాయక్, రెవెన్యూ ఇన్స్పెక్టర మల్లికార్జున, ఆరోగ్య అధికారి వెంకటరమణ, ఎస్సై రామ్‌భూపాల్‌యాదవ్, మండల కన్వీనర్ మధుసూదన్‌రెడ్డి, అమూల్యరెడ్డి, ఉమామహేశ్వరరెడ్డి, మార్కెట్ యార్డ్ చైర్మెన్ ఈశ్వర్‌రెడ్డి, శ్రీనివాసులు నాయుడు, సర్పంచ్‌లు సుజాతమ్మ, శంకర, చిన్నపరెడ్డి, శ్రీనివాసులు, హేమశేఖర్‌రెడ్డి, ఆసుపత్రి అభివృద్ధి కమిటీ చైర్మెన్ రామ్‌దేశాయిరెడ్డి, కొండ మల్లికార్జున, మబ్బు అశోక్‌వర్ధన్‌రెడ్డి, మోహన్‌రెడ్డి, మైనార్టీ నాయకులు బావాఫక్రొద్దీన్, పొలం సిద్దారెడ్డి, చిదానందరెడ్డి, రమణప్ప, సచివాలయ సిబ్బంది, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రజల సమస్యలు అడిగి తెలుసుకుంటున్న ఎమ్మెల్యే సిద్దారెడ్డి

జగనన్న ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ఇతర రాష్ట్రాలకు ఆదర్శం-ఎమ్మెల్యే

పథకాలు వివరిస్తున్న ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి

యల్లనూరు, అక్టోబర్ 22 ప్రభాతవార్త

రాష్ట్రంలో జగనన్న ప్రభుత్వం నిష్పక్షపాతంగా అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అన్ని రాష్ట్రాల ప్రభుత్వాలు ఆదర్శంగా తీసుకుంటాయని శింగనమల ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి పేర్కొన్నారు. శనివారం మండలంలోని లింగారెడ్డిపల్లి, మల్లాగుండ్ల గ్రామాల్లో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ముందుగా ఎమ్మెల్యేకు పూలమాలలతో వైకాపా నాయకులు ఘనంగా స్వాగతం పలికారు. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమానికి విశేష స్పందన లభించింది. ప్రభుత్వ పథకాల గురించి ప్రజలకు వివరిస్తూ లబ్దిదారులకు ప్రభుత్వం నుండి పొందిన లబ్దిని తెలుపుతూ సంక్షేమ లబ్ది వివరాల కరపత్రాలను అందచేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు సకాలంలో అందుతున్నాయన్నారు. మునుపటి ఏ ప్రభుత్వాలు చేయని విధంగా ఇంటి వద్దకే సంక్షేమ పథకాలు వస్తున్నాయని ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ రమాదేవి, ఇన్‌చార్జ్ ఎంపిడిఒ రామచంద్రారెడ్డి, ఇఒఆర్‌డి విజయశేఖర్‌నాయుడు, జెడ్‌పిటి భోగాతి ప్రతాప్‌రెడ్డి, వైకాపా నాయకులు ఈశ్వర్‌రెడ్డి, వెంకటరామిరెడ్డి, రామ్మోహన్‌రెడ్డి, మల్లికార్జునరెడ్డి, లక్ష్మిరెడ్డి, మనోహర్, సర్పంచు గంగరాజు, తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి వికేంద్రీకరణ ప్రజా ఉద్యమం

సమావేశంలో మాట్లాడుతున్న ప్రముఖ రచయిత బండి నారాయణస్వామి

మొదటి పేజి తరువాయి.. వక్తలు ముక్తకంఠంతో నినదించారు. అభివృద్ధి వికేంద్రీకరణ, రాష్ట్ర నిత్య ప్రయోజనాల సాధన తక్షణ అవసరమని, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మూడు ప్రాంతాలను సమాన పరిపాలన వికేంద్రీకరణ, అభివృద్ధి ద్వారా న్యాయం చేయాల్సిన ఆవశ్యకతను సభ్యులందరూ తమ ప్రసంగాల్లో తెలియజేశారు. తరతరాలుగా రాయలసీమ వెనుకబడిన తనాన్ని అనుభవిస్తూనే ఉందని, పాలకులు స్వార్థ రాజకీయాలతో రాయలసీమ, ముఖ్యంగా అనంతపురం జిల్లా వంటి ప్రాంతాలను, రాష్ట్రంలో వెనుకబడిన ఏడు జిల్లాలను ప్రభుత్వాలు విస్మరిస్తున్నాయని వక్తలు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో అధికార కేంద్రీకరణ జరగకుండా అభివృద్ధి వికేంద్రీకరణ అసాధ్యమని అభిప్రాయ పడ్డారు. రాయలసీమకు సంబంధించిన న్యాయమైన హక్కుల సాధన కోసం ఒక కార్యచరణ ప్రణాళికతో ముందుకు వెళ్లాలని, ఆ ఉద్యమం ప్రజా ఉద్యమంగా మార్చాలని సమావేశంలో తీర్మానించడమైంది. శ్రీభాగ్ ఒడంబడిక జరిగి ఈ ఏడాది నవంబర్ 16నాటికి 85 సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భంగా ఆరోజు అనంతపురంలోని లలిత కళాపరిషత్‌లో భారీ సదస్సు ఏర్పాటు చేయాలని తీర్మానించారు. అలాగే రాజకీయ పార్టీలు, సంఘాలు, కులమతాలకు అతీతంగా ఉద్యమాన్ని నడపాలని నిర్ణయించారు.

నూతన జెఎసి కమిటీ ఏకగ్రీవం : ఈ కమిటీకి కన్వీనర్‌గా సీనియర్ న్యాయవాది బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా సభ్యులు ఆలూరు రామిరెడ్డి, కో కన్వీనర్‌గా న్యాయవాది సి.హనుమన్న (అనంతపురం)ను ఏకగ్రీవంగా సమావేశంలో ఎన్నుకున్నారు. కోర్ కమిటీ సభ్యులుగా రిటైర్డ్ ఎంపిడిఓ బి.నాగరాజు, సీనియర్ జర్నలిస్టు కె.పి.కుమార్, రైతు సంఘం నాయకులు శ్రీనివాసులునాయుడు, నిరుద్యోగ యూనియన్ రాష్ట్ర నాయకులు వైఎస్ థామస్‌రెడ్డి, సెరా స్వచ్ఛంద సంస్థ ప్రతినిధి కుళ్లాయిస్వామి, ఎల్‌కెపి అధ్యక్షులు గాజుల వెంకటసుబ్బయ్య, యోగా ఇన్ స్ట్రక్టర్ కె.కృష్ణవేణి, రెడ్డి రైతు సంఘం నాయకులు శ్రీనివాసులు, స్టూడెంట్ యూనియన్ లీడర్ ఎన్.బాబు ఎన్నికయ్యారు. ఈ సమావేశంలో ప్రముఖ రచయిత బండి నారాయణస్వామి, సాగునీటి నిపుణులు పాణ్యం సుబ్రహ్మణ్యం, రచయిత అప్పిరెడ్డి హరినాథ్‌రెడ్డి, వార్త బ్యూరో సీనియర్‌జర్నలిస్టు భోగేశ్వరరెడ్డి, కె.పి.కుమార్, న్యాయవాది సత్యనారాయణరెడ్డి, ఎమ్మార్పిఎస్ మధు, దళిత యువకుడు ఓబులేసు, డాక్టర్ వీరభద్రయ్య, రిజర్వేషన్ల ఎంప్లాయీస్ అసోషియేషన్ అధ్యక్షులు రామచంద్ర, నిరుద్యోగుల ఐక్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు టిపి రామన్న, వివిధ ప్రజా సంఘాలు, సంస్థల ప్రతినిధులు నాయకులు ప్రసంగించారు.

వాల్మీకుల చిరకాలవాంఛ నెరవేర్చ బోతున్న ఘనత సీఎం జగన్‌కే దక్కుతుంది

- వాల్మీకి ద్రోహులుగా మిగులుతామని టీడీపీ నేతలు కుతంత్రాలు - జడ్పి చైర్మన్ బోయ గిరిజమ్మ

విలేకర్ల సమావేశంలో మాట్లాడుతున్న జడ్పి చైర్మన్ బోయ గిరిజమ్మ

అనంతపురం సిటీ, అక్టోబర్ 22 ప్రభాతవార్త

వాల్మీకులను ఎస్టీ జాబితాలోకి పునరుద్ధరణ చేయాలని, వాల్మీకుల చిరకాల వాంఛను ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌హోహన్‌రెడ్డి నెరవేర్చ బోతున్నారని జడ్పి చైర్మన్ బోయ గిరిజమ్మ పేర్కొన్నారు. జిల్లా వైకాపా కార్యాలయంలో జడ్పి చైర్మన్ బోయ గిరిజమ్మ, ఏడిసిసి బ్యాంకు మాజీ చైర్మన్ పామిడి వీరాంజినేయులు విలేకర్ల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. వాల్మీకులను ఎస్టీ జాబితాలోకి పునరుద్ధరణ చేయాలని వాల్మీకులు చేస్తున్న పోరాటాలను పాదయాత్రలోనే వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి గుర్తించి అధికారంలోకి రాగానే ఎస్టీ జాబితాలోకి వాల్మీకులను చేరుస్తామని హామీ ఇచ్చారన్నారు. వాల్మీకులను ఎస్టీ జాబితాలోకి చేర్చాలని వాల్మీకి సంఘం నేత ఈశ్వరయ్య చేపట్టిన సత్యాగ్రహ దీక్షకు జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిని ముఖ్యమంత్రి పంపించి ఏక సభ్య కమిషన్‌ను ఏర్పాటు చేసి మూడు నెలల్లో కమిటీ నివేదికను తెప్పించుకుంటామని భరోసా ఇచ్చారన్నారు. అంతేకాకుండా కమిటీ నివేదికలు అసెంబ్లీలో ఆమోదించి ఆరు నెలల్లోపు వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేరుస్తామని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి స్పష్టమైన హామీని ఇచ్చారన్నారు. వాల్మీకుల కలలను ముఖ్యమంత్రి నెరవేరుస్తుంటే వాల్మీకి ద్రోహులుగా మిగిలిపోతామన్న భయంతో టీడీపీ నేతలు ఏక సభ్య కమిటీని రద్దు చేఆయలని డిమాండ్ చేస్తున్నారని విమర్శించారు. సైదేళ్లపాటు కేంద్రంలో, రాష్ట్రంలో బిజెపి టీడీపీలు కలిపి పని చేశాయని, నాడు కేంద్రంలో వారికి కావాల్సిన పనులన్నీ చేయించుకున్నారు తప్పా వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్చే అంశాన్ని ఎందుకు ఆమోదించ లేక పోయారని వారు ప్రశ్నించారు. టీడీపీ నేతలకు చిత్తశుద్ధి ఉంటే ఏకసభ్య కమిషన్ కలిసి పార్టీలకు అతీతంగా సలహాలు ఇద్దామని వారు అన్నారు. ఎవరెన్ని కుట్రులు పన్నినా వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్చి తిరుతారని వారు స్పష్టం చేశారు. ఈ సమావేశంలో వాల్మీకి సంఘం నేతలు పొగాకు రామచంద్ర, రమేష్, సుధాకర్, కృష్ణ, లక్ష్మినారాయణ, నల్లప్ప తదితరులు పాల్గొన్నారు.

పని చేస్తున్నాం...మమ్మల్ని ఆశీర్వదించండి

-ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి

పుట్టపర్తి గణేష్ సర్కిల్‌లో ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డికి స్వాగతం పలుకుతున్న దృశ్యం

పుట్టపర్తి, అక్టోబర్ 22, ప్రభాతవార్త

త్రపి ఒక్క అర్హునికి అభివృద్ధి, సంక్షేమ ఫలాలు అందిస్తున్నామని, మమ్మల్ని ఆశీర్వదించాలని ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి కోరారు. శనివారం నాడు శ్రీ సత్యసాయి జిల్లా కేంద్రం పుట్టపర్తి మున్సిపాలిటీ ఎనుములపల్లి గణేష్‌సర్కిల్, రెండవ సచివాలయ వార్డు పరిధులలో గడపగడపకు మనప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రజా ప్రతినిధులు, అధికారులు, పార్టీ శ్రేణులతో కలసి ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. స్థానిక వార్డు కౌన్సిలర్ ఈశ్వరమ్మ, సాయినాథ్ యాదవ్ ఆధ్వర్యంలో గడపగడప కార్యక్రమం జరిగింది. ఎమ్మెల్యే శ్రీధర్ రెడ్డి ప్రతి ఇంటికి వెళ్ళి ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాలను వివరిస్తూ ప్రజా సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అక్కడికక్కడే అధికారులతో మాట్లాడి వాటి పరిష్కారానికి ఆదేశించారు. ఈ సందర్భంగా శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ, ప్రతి మనిషికి మంచి చేసే లక్ష్యంతో ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోమన్ రెడ్డి ప్రభుత్వం ముందుకెళుతోందన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలనే కాక అనేక సంక్షేమ పథకాలను పారదర్శకంగా అందిస్తున్నారని, గత ప్రభుత్వ హయాంలో మాదిరిగా అవినీతికి తావు లేకుండా అర్హులకు నేరుగా ఫలాలు చేరుతున్నాయన్నారు. పుట్టపర్తి నియోజకవర్గంలోని గతంలో ఎన్నడూ లేని విధంగా అభివృద్ధి, సంక్షేమం అమలు జరుగుతోందని, ప్రతి ఒక్కరూ ఈ విషయాన్ని గుర్తు పెట్టుకొని తమను ఆశీర్వదించాలని అవ్వతాతలను, అమ్మలక్కలను కోరారు. ఈ సందర్భంగా స్థానికులు పూలమాలలు, హరతులతో ఎమ్మెల్యేకు సాదర స్వాగతం పలికారు.

బాధ్యతా యుతంగా విధులు నిర్వర్తించండి

- ప్రజలకు మేలు చేకూరేలా నిర్ణయాలు తీసుకోండి

- జడ్పి చైర్మన్ బోయ గిరిజమ్మ

సమావేశంలో మాట్లాడుతున్న జడ్పి చైర్మన్ బోయ గిరిజమ్మ

అనంతపురం సిటీ, అక్టోబర్ 22 ప్రభాతవార్త

జిల్లా అధికారులు బాధ్యతా యుతంగా విధులునిర్వర్తించి ప్రజలకు మేలు చేకూరేలా నిర్ణయాలు తీసుకోవాలని జడ్పి చైర్మన్ బోయ గిరిజమ్మ సూచించారు. జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో గ్రామీణ అభివృద్ధి స్థాయి సంఘ సమావేశాన్ని శనివారం నిర్వహించారు. కార్యక్రమానికి జడ్పి చైర్మన్ బోయ గిరిజమ్మ అధ్యక్షత వహించగా జడ్పి సీఈఓ భాస్కర్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జడ్పి చైర్మన్ మాట్లాడుతూ.. అధికారులు జిల్లా స్థాయి సమావేశానికి అందించే నివేదికల్లోకూడా తప్పులు ఉంటున్నాయని జిల్లా స్థాయి నివేదికల్లోనే ఇంత నిర్లక్ష్యంగా ఉంటుంటే ఇక ప్రజలకు అందించే సేవల్లో ఎంత మాత్రం బాధ్యతతో ఉంటున్నారో అర్థం అవుతోందన్నారు. విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తే ఉపేక్షించ బోమని హెచ్చరించారు. ప్రజలందరికీ మేలు చేయాలన్నదే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆకాంక్ష అని, ముఖ్యమంత్రి ఆశయానికి అనుగుణంగా జిల్లాలోని అధికారులు అందరూ పనిచేయాలని ఆమె సూచించారు. అంతేకాకుండా మీ నిర్లక్ష్యం వల్ల ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని సూచించారు. జిల్లాలో అనుభవం ఉన్న అధికారులు ఎందరో ఉన్నారని ప్రజా సంక్షేమానికి మీ అభివృద్ధిని వినియోగించాలని ఆమె సూచించారు. స్థాయి సంఘ సమావేశాలలో సభ్యులు తీసుకొస్తున్న సమస్యలను, పనుల పురోగతిని ఎప్పటికప్పుడు నివేదించాలని ఆమె సూచించారు. ఈ సందర్భంగాపలువురు జడ్పిటిసి సభ్యులు సభ దృష్టికి తీసుకొచ్చిన సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని సూచించారు. సమావేశంలో పలువురు జడ్పిటిసిలతోపాటు అధికారులు పాల్గొన్నారు.

జగన్‌తోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యం

- గ్రామ స్వరాజ్య స్థాపనే సీఎం జగన్ ధ్యేయం - ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి

సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తున్న కాపు రామచంద్రారెడ్డి

గుమ్మఘట్ట, అక్టోబర్ 22 ప్రభాతవార్త

అనంతపురం జిల్లా వైసీపీ అధ్యక్షులు జిల్లా అభివృద్ధి మండలి చైర్మన్ రాయదుర్గం ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం మండల పరిధిలోని జె.వెంకటాంపల్లి గ్రామంలో శనివారం చేపట్టారు. విప్ కాపు రామచంద్రారెడ్డి గడపగడపకు వెళ్లి ప్రభుత్వం గత మూడేళ్లుగా ప్రజల సంక్షేమం కొరకు అందించిన సంక్షేమ పథకాలలో లబ్ది దారులకు సంబంధించిన బ్రౌచర్లను ప్రజల వద్దకు తీసుకుంటూ ప్రభుత్వం ప్రజల బాగోగులు కోసం చేపట్టిన ప్రతి సంక్షేమం ప్రజలకు అందుతున్నాయని ఆనందం వ్యక్తం చేస్తుండడం ప్రజల్లో వైసీపీ పార్టీ పట్ల విశ్వసనీయత, నమ్మకం మెండుగా కనిపించడంతో గడపగడప కార్యక్రమంకు విశేష స్పందన లభించింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాపు రామచంద్రారెడ్డి మాట్లాడుతూ.. జాతిపిత మహాత్మాగాంధీ గ్రామ స్వరాజ్య స్థాపన చేపట్టాలని కలలుకన్నారని ఆయన కలలను, దివంగత ముఖ్యమంత్రి మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి తనయుడు, రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సాకారం చేశారన్నారు. గ్రామల్లో తలెత్తే సమస్యలను పరిష్కారం కొరకు గ్రామంలోనే సచివాలయ వ్యవస్థను ఏర్పాటు చేసి ఆ సమస్యలను పరిష్కారం కొరకు అధికార గణాన్ని ఏర్పాటు చేసి సమస్యల పరిష్కారం చేపట్టాలని అధికార గణాన్ని పురమాయించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర రైతు విభాగ ప్రధాన కార్యదర్శి గౌని ఉపేంద్రరెడ్డి, జడ్పిటిసి మహేష్, ఎంపిపి భవాని, వైసిపి నాయకులు గొల్లపల్లిగౌని, లక్ష్మికాంతరెడ్డి, వెంకటాంపల్లి అశ్వర్థరెడ్డి, మండల కన్వీనర్ బోయ మంజునాథ్, మాజీ జడ్పిటిసి వన్నప్ప, సర్పంచులు కవిత రాజేష్, రమేష్, ఉమేష్‌రెడ్డిలు ఎంపిటిసి ఓబుళ కాంతమ్మ, సచివాలయ సిబ్బంది, వాలెంటీర్లు, వైఎస్ఆర్‌సిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

వెన్నెముకలాంటి కార్యకర్తలకు వెన్నుదన్నుగా ఉంటా

- కార్యకర్తల సమావేశంలో ఎమ్మెల్యే దుద్దుకుంట

సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే శ్రీధర్‌రెడ్డి

ఓబుళదేవరచెరువు, అక్టోబర్ 22, ప్రభాతవార్త :

రాష్ట్ర ముఖ్యమంత్రిగా జగన్‌మోహన్‌రెడ్డి పగ్గాలు చేపట్టడానికి, అహర్నిషలు శాయశక్తులా కృషి చేసిన వెన్నుముకలాంటి వైకాపా కార్యకర్తలకు వెన్నుదన్నుగా ఉంటానని పుట్టపర్తి ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి స్పష్టం చేశారు. స్థానిక ఐటిఐ కలాశాల ప్రాంగణంలో శనివారం ఏర్పాటు చేసిన వైకాపా కార్యకర్తల సమావేశం ఎమ్మెల్యే ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీధర్‌రెడ్డి మాట్లాడుతూ ఆపత్కాలంలో వైకాపాను బలోపేతం చేయడానికి, అధికారం చేపట్టడానికి కార్యకర్తలు నాయకులు చేసిన కృషి ఏనలేనిదన్నారు. ఎలాంటి ప్రతిఫలాపేక్ష ఆశించకుండా నేటి వరకూ వైకాపా ప్రభుత్వం చేసే ప్రతి కార్యక్రమం, ఎమ్మెల్యే, మంత్రులు చేసే కార్యక్రమాలకు తమ వంతు బాధ్యతగా పాల్గొని విజయవంతం చేస్తూనే ఉన్నారన్నారు. అలాంటి కార్యకర్తలకు ప్రభుత్వం నుండి వచ్చే పథకాలు ఇతర అభివృద్ధి పనులను వారి కోసమే కేటాయించి వారి ప్రగతికి తన వంతు తోడ్పాటును అందిస్తానని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. కార్యక్రమంలో కన్వీనర్ శ్రీనివాసరెడ్డి, ఎంపిపి పర్వీన్‌భాను, జడ్పిటిసి దామోదర్‌రెడ్డి, అగ్రి బోర్డు చైర్మెన్ లక్ష్మిరెడ్డి, మైనార్టీ నాయకులు తుమ్మల షామీర్‌బాష, కో అప్షన్ నిషార్, నాయకులు ఎద్దుల రామసుబ్బారెడ్డి, సర్పంచ్ గోవిందు, మాకం వెంకటరమణప్ప, బాబావఫకృద్దీన్, భారతి సిమెంట్ రఫి, ఎంపిటిసిలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

జగన్‌పాలన మొత్తం దాడులు, విధ్వంసాలు, హత్యలు, దౌర్జన్యాలు

- సొంత చెల్లెల్లే విమర్శిస్తుంటే ముఖ్యమంత్రి పదవీలో కూర్చునే అర్హత ఉందా? - మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి

బుక్కపట్నం రూరల్, అక్టోబర్ 22, ప్రభాతవార్త

రాష్ట్రంలో ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి పాలనలో దాడులు, విధ్వంసాలు, హత్యలు దౌర్జన్యాలు పరాకాష్టకు చేరాయలని మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి విమర్శించారు. శనివారం బుక్కపట్నం మండలంలోని మారాల, క్రిష్ణాపురం, మారాల తాండా, బుచ్చయ్యగారిపల్లి తదితర గ్రామాలలో పల్లె పర్యటించి, టిడిపి కుటుంబాలను పరామర్శించి ఆయా కుటుంబాలకు మొత్తం రూ.68 వేల ఆర్థిక సహాయం అందించినట్లు తెలియజేశారు. ఈ సందర్భంగా పల్లె మాట్లాడుతూ,ముఖ్యమంత్రి సొంత బాబాయిని హత్య చేసిన నిందితులను వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఆయన సొంత బాబాయికే రక్షణ లేకపోతే ప్రజలకు ఏం రక్షణ కల్పిస్తారని, సొంత అన్న జగన్‌పై నమ్మకం లేదని ఆయన సోదరి షర్మిల, బాబాయి కూరుతు సునీతలే స్వయంగా చెబుతున్నారంటే ఆయన ముఖ్యమంత్రి పదవిలో కూర్చునే అర్హత ఉందా? అంటూ పల్లె ప్రశ్నించారు. తొలుత కృష్ణాపురంలో మృతి చెందిన తెదేపా నాయకులు పెద్దినేని వెంకటేష్ కుటుంబాన్ని పరామర్శించి ఆయన కుమారుడు ప్రకాష్‌కి ధైర్యం చెప్పారు. అదే గ్రామంలో అనారోగ్యంతో బాధపడుతున్న లక్ష్మిదేవి, తులసమ్మ, డిష్‌వెంకటరమణ, చెన్నమ్మ, శ్రీరాములు, వాటర్ ప్లాంట్ వెంకటేష్, భాస్కర్‌లను పల్లె పరామర్శించారు. రామసాగంలో మృతి చెందిన శ్రీరాములు కుటుంబ సభ్యులైన రామాంజినమ్మ, వారి పిల్లలను, పుల్లమ్మ కుటుంబాన్ని, మారాజు తాండాలో అనారోగ్యంతో బాధపడుతున్న సిమీకిబాయ్ కుటుంబాన్ని పరామర్శించి ఆమె భర్త సూర్యనాయక్‌కు ఆర్థిక సహాయం అందించారు. మాజీ ఎంపిటిసి నారాయణ స్వామి, నాయక్‌ను, అక్కడి నుండి బుచ్చయ్యగారిపల్లిలో లక్ష్మిదేవి, రామాంజినమ్మ, నాగమణి, చంద్ర, గాయత్రి, శ్యామల, లక్ష్మిదేవి, సంధ్యారాణి, జయరాం కుటుంబాలను పరామర్శించి వారి కుటుంబాలకు కొంత మేర ఆర్థిక సమాయం అందజేశారు. ఇలా ఆయా గ్రామాలలో అనారోగ్య బాధితులు, మృతి చెందిన వారి కుటుంబాలను పరామర్శించి రూ.68 వేల మేర ఆర్థిక సహాయం అందించినట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రితో పాటు మండల టిడిపి కన్వీనర్ మల్లిరెడ్డి, టిడిపి నాయకులు సామకోటి ఆదినారాయణ, వెంకటసుబ్బారెడ్డి, వెంకటనారాయణ రెడ్డి, గంగాధర్, వడ్డెర్ల సాధికారత కమిటీ జిల్లా అధ్యక్షుడు రవీంద్ర, మురళీ, నాగరాజు, కిష్టప్ప, ఆంజనేయులు, నారాయణ స్వామి, సుధాకర్, శంకర, కె.రవి, రామ్మోహన్, రవినాయుడు, నారాయణ స్వామి, సకలేనాయక్, నాగరాజు, మంజు, తదితర టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

టిడిపి ఎమ్మెల్సీ అభ్యర్థిని గెలిపించుకుందాం

- పెరుమాళ్ళ జీవానందరెడ్డి

ఎన్టీఆర్ విగ్రహానికి నివాళులు అర్పిస్తున్న పెరుమాళ్ళ, పట్టబద్రుల ఓటర్ నమోదు చేస్తున్న పెరుమా